
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 02, ఫిబ్రవరి 2023 16 పేజీలు



# దేవాలయాల పూర్వ వైభవానికి కృషి



: మంత్రి జగదీష్‌రెడ్డి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పేరొ 2న్నారు. బుధవారం కోదాడ గుట్టపైన లింగమంతుల స్వామి, దేవతా మూర్తుల జీవోద్దారణ విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమంలో

2లో...



2 లో..

లాంగ్వేజి పండిట్స్ సహాయ నిరాకరణ

9, 10 తరగతులకు బోధన నిలిపివేత

పదోన్నతులు కల్పించాలని డిమాండ్

# పదోన్నతుల కోసం పోరాటం

**నడిగూడెం, ప్రభాతవార్త :** లాంగ్వేజి పండిట్‌లు ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం పోరు సాగిస్తున్నారు. పాలకులు ఇచ్చిన హామీలు అమలు జరగడం లేదు. ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం జీవోలు జారీ చేస్తుందే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. పదోన్నతులు ఇస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పుడల్లా తమ సమస్య కూడా పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో తప్పని పరిస్థితుల్లో లాంగ్వేజి పండిట్స్ తిరిగి ఆందోళనకు దిగారు.

రాష్ట్రంలో తెలుగు, హిందీ, ఉర్దూ దేశీయ భాషలను బోధించే ఉపాధ్యాయుల పదోన్నతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రస్తుతం రాష్ట్రంలో 12 వేల మంది భాషా పండిట్‌లు, పిఇటిలు ఉన్నట్లు సమాచారం. 2017 డిసెంబర్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ భాషా పండితులకు పదోన్నతులకు కల్పిస్తామని హామీ ఇవ్వగా నేటికీ కార్యరూపం దాల్చలేదు. భాషా పండితుల విద్యార్హతల్లో కూడా ఎలాంటి తేడా లేదు. డిగ్రీతో పాటు ఎంఫిల్, పిహెచ్‌డి కూడా పూర్తి చేసిన భాషా పండితులు ఉన్నారు. గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు,

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు..

# అన్యాయం

-ఎంపిలు కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని తెలంగాణ ప్రజలకు ఉపయోగం లేకుండా రూపొందించారని భువనగిరి, నల్లగొండ పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో కాజిపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం ఊసేలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మామీలను మరోసారి విస్మరించిందని

2 లో..

# యాదాద్రి మున్సిపల్ చైర్మన్ అవిశ్వాసంపై కోర్టు స్టే

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి మున్సిపల్ కౌన్సిల్లర్లకు భారీ షాక్ తగిలింది. మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధ హెమెందర్‌గౌడ్ అవిశ్వాస తీర్మానంపై హైకోర్డు స్టే ఇచ్చింది. చైర్పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ మద్దతు దారులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..

2లో...

కారులో తరలిస్తున్న

# గంజాయి పట్టివేత

వెంబడిస్తూ గంజాయి వాహనాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

భారీగా పట్టుబడిన గంజాయి

వాహనాన్ని వదిలి పరారైన స్మగ్లర్లు

గంజాయి, కారు స్వాధీనం



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

హైద్రాబాదు నుండి ఇనోవా కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని టాస్క్ ఫోర్స్ పోలీసులు వెంబడించి పట్టుకున్న ఘటన చిట్యాల మండల బొంగోని చెర్వు గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. హైద్రాబాద్ ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు

2 లో..

# యాదాద్రికి రానున్న లక్ష మంది భక్తులు

-మంత్రి జగదీష్‌రెడ్డి

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ముఖ్యమంత్రి కేసీఆర్ దృడ సంకల్పంతో ప్రపంచంలోనే ప్రత్యేక ఆలయంగా రూపుదిద్దుకున్నదని, మున్నుందు నిత్యం లక్షమంది భక్తులు ఆలయ సందర్శన కోసం రానున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన యాదగిరిగుట్టలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం నిత్యం 20వేల మంది, వారాంతంలో 30 వేల మంది వస్తున్నారని అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాదగిరిగుట్టకు వచ్చేందుకు ప్రత్యేక వసతులతో సుమారు రూ.7 కోట్లతో బస్టాండ్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కేసీఆర్ పాలనను దేశంలోని అన్ని రాష్ట్రాలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, జిలాన పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతుల కోసం పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

విద్యా మంత్రులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. స్పందన కొరవడింది. ప్రతిసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు భాషా పండితుల సమస్య తెర మీదకు తెచ్చి ఎన్నికల అనంతరం కనుమరుగు చేస్తున్నారు. ఒకసారి 17, 18 జీవోలు కూడా జారీ చేసి ఎమ్మెల్సీ ఎన్నికలు అవగానే వదిలేశారు. పదోన్నతులకు అర్హత ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు. గ్రేడ్-2 భాషా పండితుల జాబ్‌చార్టు ప్రకారం 8వ తరగతి వరకే విద్యాభోదన చేయాలి. అయినప్పటికీ 9, 10 తరగతులకు కూడా భోదిస్తున్నారు. ప్రస్తుతం జారీ చేసిన పదోన్నతుల షెడ్యూల్‌లో వారిని పక్కకు పెట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం భాషా పండితులు సహాయ నిరాకరణ కార్యక్రమం చేపట్టారు. 9, 10 తరగతుల విద్యాభోదన నిలిపివేసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సహాయ నిరాకరణ కొనసాగిస్తామని పలువురు భాషా పండితులు పేర్కొన్నారు. వారి ఆందోళన నేపథ్యంలో 2021లో 8630 పండిత పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో 2, 3తో పాటు జీవో 110 కూడా జారీ చేసింది. స్కూల్ అసిస్టెంట్ భాషల పోస్టులను భాషా పండితులతోనే భర్తీ చేయాలని సదరు జీవోలో పేర్కొన్నారు. అమలు జరగకపోవడంతో సహాయ నిరాకరణకు దిగారు. ఎన్నాళ్లు గ్రేడ్-2 భాషా పండితులుగానే ఉండాలని ఆవేదన చెంది ఆందోళన బాట పట్టారు. జాబ్‌చార్టు ప్రకారం 6, 7, 8 తరగతులకు మాత్రమే భోదించి 9, 10 తరగతుల భోదన బహిష్కరించేందుకు భాషా పండితులు, పిఇటిల సంయుక్త కార్యాచరణ కమిటీ నిర్ణయించింది. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపధ్యంలో విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం స్పందించి భాషా పండితుల సమస్య పరిష్కారానికి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**భాషా పండితులతో వెట్టి చాకిరీ: కొంపెల్లి శ్రీనివాసరావు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నాయకులు**

లాంగ్వేజ్ పండిట్స్‌కు నెలకు రూ. 150 అదనపు అలవెన్స్ ఇస్తూ వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. జీవో 363 ప్రకారం ప్రతి హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ కేటగిరి మాత్రమే ఉండాలి. ఎస్‌జిటిలను తొలగించారు. గ్రేడ్-2 లాంగ్వేజ్ పండిట్స్, పిఇటిలకు మాత్రం పదోన్నతులు కల్పించడం లేదు. అందుకే సహాయ నిరాకరణ చేపట్టాం. 9, 10 తరగతుల భోదన నిలిపివేశాం. కోర్టు తీర్పుకు లోబడి పదోన్నతులు కల్పించాలి. కోర్టు కేసుల పేరుతో సమస్యను పరిష్కరించడంలో జాప్యం చేయవద్దు.

## యాదాద్రి జిల్లాకి నేషనల్ రూరల్ లైవ్లీవుడ్ మిషన్ బృందం పర్యటన

బీబీ నగర్, ప్రభాతవార్త:

యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల పనితీరుపై అధ్యాయనం చేయడానికి వివిధ రాష్ట్రాల నుండి నేషనల్ రూరల్ లైవ్లీవుడ్ మిషన్(ఎన్ఆర్ఎల్ఎం) బృందం గ్రామంలో పర్యటించారు. సంఘాల పనితీరుని క్షుణ్ణంగా పరిశీలించారు. సంఘాలు ఎలా పొదుపు చేస్తున్నారు, ఎలా బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి లోన్ తీసుకోవడం, సకలంగా చెల్లింపు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. చిన్న సంఘాలు, గ్రామ సంఘం, మండల సమైక్య మీటింగ్‌కి హాజరై లోన్ల ద్వారా జీవనోపాదులను ఏ విధంగా పెంపొందించుకుంటున్నారు. రీపేమెంట్ ఏ విధంగా చేస్తున్నారని, క్షుణ్ణంగా తెలుసుకుని వారి యొక్క పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మా రాష్ట్రాలలో కూడా ఇదే విధంగా అమలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ జోజప్ప, ఎన్ఆర్ఎల్ఎం టీం లీడర్ రామచంద్ర రెడ్డి, ఏపీఎంలు శ్రీనివాస్, సుధాకర్, మల్లేష్, సిబిఒ ఆడిటర్ మాధవి, సీసలు మల్లేష్, నర్మదా, శ్రీలత, శ్రీనిధి మేనేజర్ ఆలీ, అకౌంటెంట్ స్వప్న, గ్రామ సంఘం అధ్యక్షురాలు హాజరయ్యారు.

# కేంద్రం బడ్జెట్ కార్పోరేట్, బీజేపీ పాలిత రాష్ట్రాల బడ్జెట్

- నిరుద్యోగం, రైతాంగం, విభజన హామీలను పూర్తిగా విస్మరించారు
- బడ్జెట్‌లో విద్య, వైద్యం, రైతులు, సామాన్యులకు తీరని అన్యాయం
- కేంద్రం బడ్జెట్‌పై సర్వత్రా విమర్శలు

కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:

కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు, బీజేపీ పాలిత రాష్ట్రాలు, ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల కోసం ప్రవేశపెట్టి బడ్జెట్‌గానే ఉంది. ఈ బడ్జెట్ వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ఎలాంటి ఉపయోగం లేదు. కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగులు, రైతాంగ సంక్షేమానికి సంబంధించిన అంశాలను పొందుపర్చకపోవడం సరైందికాదు. ధాన్యం కొనుగోలు ప్రోత్సాహన్ని తగ్గించి క్రాప్ ఇన్సూరెన్స్‌కు కోత పెట్టడంతో పాటు మార్కెట్‌లో రైతుల ఉత్పత్తులకు బడ్జెట్‌లో కోతలు పెట్టి రైతాంగానికి అన్యాయం చేశారు. ఉపాధిహామీ పథకంలో భారీ కోత పెట్టి పేదలకు అన్యాయం చేశారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే అంశాన్ని పొందుపర్చకుండా యువతను నిరాశపర్చారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ లాంటి రాష్ట్ర విభజన హామీలు విస్మరించారు. జీఎస్టీలో రాష్ట్రాలకు రావాల్సిన వాటాల పెంపుదలకు సంబంధించి ప్రస్తావన లేకపోవడం దుర్మార్గమైంది.

**- బడ్జెట్‌లో తీవ్ర నిరాశ కలిగించింది : యెర్రా కామేష్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించింది. గత కొన్ని సంవత్సరాలుగా ఊరిస్తున్న కొవ్వూరు రైల్వేలైన్ విషయంలో ఈ బడ్జెట్‌లో కూడా కేటాయింపులు జరగలేదని విమర్శించారు. బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్పందించారు. ఈ బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గిరిజన యూనివర్సిటీకి కేటాయించిన నిధులు తూతూ మంత్రంగానే ఉన్నాయని, బయ్యారం ఉక్కు గనుల ప్రస్తావన లేదని, ఎక్కడ కూడా విభజన చట్టం హామీల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. యూరియాకు 30 వేలకోట్లు తగ్గించడం వల్ల వ్యవసాయ రంగం కుదేలు అయ్యే ప్రమాదం ఉందని, ఉపాధిహామీ పథకానికి 13 వేల కోట్లను తగ్గించారని, దీనిపై గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు.

**- కేంద్ర బడ్జెట్‌లో మైనార్టీలకు అన్యాయం చేశారు : మైనార్టీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్‌పాషా**



భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనార్టీ మంత్రిత్వ శాఖకు కేవలం రూ.3097.60 కోట్లు కేటాయించి మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం చేశారు. మైనార్టీలను ఆర్థికంగా విద్యాపరంగా, తొక్కి పెట్టాలనే ఉద్దేశ్యంతో మైనార్టీ ఉపకార వేతనాలను రద్దు చేయడంతో పాటు మౌలానా ఆజాద్ యూనివర్సిటీ గత కొన్నేళ్లుగా అందిస్తున్న ఫెలోషిప్‌ను కూడా రద్దు చేయడం జరిగింది. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఒక్క పథకం కూడా మైనార్టీలకు అమలు నోచుకోలేదు.

**- ప్రభుత్వ రంగానికి కాపాడటానికి ఎలాంటి చర్యలు లేవు: సాబీర్‌పాషా, సీపీఐ జిల్లా కార్యదర్శి**



ప్రభుత్వ రంగాన్ని కాపాడటానికి ఎలాంటి చర్యలు లేవు. మొత్తంగా ఈ బడ్జెట్‌లో పేదలను కొట్టి అదాని, అంబానీల లాంటి కార్పోరేట్ దిగ్గజాలకు పంచిపెట్టే విధంగా రూపొందించారు. ఈ బడ్జెట్ వల్ల అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఉపాధిహామీ పథకంలో భారీ కోత పెట్టి పేదలకు అన్యాయం చేశారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే అంశాన్ని పొందుపర్చకుండా యువతను నిరాశపర్చారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ లాంటి రాష్ట్ర విభజన హామీల విస్మరించారు.

**- అన్ని వర్గాలకు అన్యాయం చేశారు : ఎడవల్లి కృష్ణ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ**



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశకు గురి చేసింది. అసలు రైతుల ఊసే లేదు. రైతులకు, విద్యా, వైద్య రంగాలకు తీవ్ర అన్యాయం జరిగింది. రాయితీల కోసం, పెద్దపీట వేశారని, ఇది అంకెల గారడీ బడ్జెట్ అని, పేద ప్రయోజనాలను కేంద్రం విస్మరించిందని ఎనీనడ జిల్లా నాయకుడు కందగట్ల సురేందర్ తెలిపారు. ఈ బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, జాతి ప్రయోజనాలు మర్చి కార్పోరేట్ పెట్టుబడిదారులకు మేలు చేసే బడ్జెట్‌గా ఉందని ఘాటుగా విమర్శించారు.

## దేవాలయాల పూర్వ వైభవానికి కృషి: మంత్రి జగదీష్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తైన కొండ, కనువిందు చేసే కోదాడ పెద్ద చెరువు, కనుచూపు మేర నీళ్లు చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన లింగమంతుల స్వామి, దేవతామూర్తుల విగ్రహ పున: ప్రతిష్టానలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. శ్రీ లింగమంతుల స్వామి దేవస్థాన నిర్మాణంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాత్ర కీలకమన్నారు. ఉదయం 7 గంటలకు ముత్యాలమ్మ తల్లిని అభిషేకించి కార్యక్రమాలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దైవ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్దలు అశేషంగా తరలించి భక్తుల సమక్షంలో లింగమంతుల స్వామి, దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హోమాలు, యాగాలు, పూజాధికాలు నిర్వహించారు. అనంతరం అతిథులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ 5వ తారీఖున ప్రారంభమయ్యే లింగమంతుల స్వామి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భగవంతుడిని దర్శించుకుని స్వామి కరుణ కటాక్షాలకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి..)

ధ్వజమెత్తారు. విభజన చట్టాన్ని ఆమోదించి పదేళ్ళు అవుతున్నా ఇప్పటివరకు ఏ ఒక్క హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఎన్నికలు రగబోయే రాష్ట్రాలకు బడ్జెట్‌లో వెసులుబాటు ఇచ్చిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బిజెపి రాజకీయం చేసిందని ఆరోపించారు.

## యాదాద్రి మున్సిపల్ చైర్మన్ అవిశ్వాసంపై కోర్టు స్టే

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి దంపతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి..)

హైద్రాబాదు నుండి విజయవాడ వైపు వెళుతున్న ఎపి20ఏఎల్3337 నంబర్ గల ఇన్నోవా కారులో భారీగా గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో వెంటనే జాతీయ రహదారి 65 వెంట ఉన్న పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందజేసి పోలీసులను అప్రమత్తంగా చేస్తూ కారును వెంబడించారు. దీంతో సమాచారం అందుకున్న చిట్యాల పోలీసులు జాతీయ రహదారిపై కాపు కాస్తూ, పోలీసులు తమని వెంబడిస్తున్నారనే విషయాన్ని గుర్తించారు. స్మగ్లర్లు తప్పించుకునే ప్రయత్నంలో తమ వాహనాన్ని చిట్యాల మండలం వెలిమినేడు వద్ద వాహనాన్ని మళ్ళించి కారును వేగంగా నడుపుతూ వెళ్లుండటంతో అదుపుతప్పి బొంగోనిచెర్వు గ్రామ శివారులోని వరి పొలాల్లోకి దూసుకెళ్ళి ఇరుక్కుపోయింది. దంతో చేసేదేమిలేక కారును అక్కడే వదిలేసి పారిపోయారు. ఆ సమయంలో ఇద్దరు మహిళలు కూడా పరుగెడుతున్నారని స్థానిక రైతులు గుర్తించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా భారీగా గంజాయి మూటలను గుర్తించారు. కారులో లభ్యమయిన గంజాయి మూటలను, అన్నోవా కారును సీజ్ చేసి హైద్రాబాదుకు తరలించారు.

## అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి1:



అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అన్నింటా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వాపురం మండలం ముస్లిం మైనార్టీ నాయకులు, మతపెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముస్లింల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అన్నిరకాలుగా కృషిచేస్తుందని, మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా మైనార్టీల కోసం రాష్ట్రప్రభుత్వం గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటుచేసిందన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరులపై దాడులు చేస్తే పీడి యాక్ట్ నమోదు చేయాలి

## టీయుడబ్ల్యూజె జిల్లా ప్రధాన కార్యదర్శి జూకంటి అనిల్



**ఆలేరుటౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** విలేఖరులపై దాడులు చేసిన వారిపై విచారణ లేకుండా దోషులుగా గుర్తించి పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని టీయుడబ్ల్యూజె హెచ్ 143 యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జూకంటి అనిల్ అన్నారు. మోత్కూర్ విలేఖరిపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో పాలకులకు, ప్రజలకు ముఖ్యమైన వ్యక్తి జర్నలిస్టులని అలాంటి విలేకరులపై దాడి చేయడం సిగ్గుచేటని విమర్శించారు. జర్నలిస్టు యాదగిరిపై దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన అవిశెట్టి యాదగిరి మోత్కూర్ మున్సి పాలిటిలో జరుగు తున్న రాజకీయ పరిణామాలపై వార్త కథనం ప్రచురించారని, అందుకు చైర్మన్ భర్త తన అనుచరులతో విలేఖరిపై దాడి చెయించడం హేయమైన చర్య అని అన్నారు. ప్రశ్నిస్తే దాడి చేసి బెదిరించే విష సంస్కృతిని ప్రోత్సహించడం మంచి పరిణామం కాదని అన్నారు. ఈ దాడిని టీయుడబ్ల్యూజెహెచ్ 143 తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని అన్నారు. విలేఖరులపై దాడులు చేసే వారిపై పిడీయాక్ట్ నమోదు చేయాలని అలాగయితే ఇలాంటి దాడులు పునరావృతం కావని ఆదిశగా చర్యలు తీసుకోవాలని జూకంటి అనిల్ ఈ సందర్భంగా పోలీస్‌శాఖ వారికి విజ్ఞప్తి చేశారు. రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని జర్నలిస్టులపై దాడులను నియంత్రించాల్సిన అవసరం పాలకులకు ఎంతైనా ఉందని ప్రజాస్వామ్యంలో పోర్త్ ఎస్టేట్‌కు రక్షణ కల్పించే విధంగా నూతన చట్టాలు చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రేడ్ 2 భాష పండితుల సహాయ నిరాకరణ

**దేవరకొండ, పిబ్రవరి 1, ప్రభాతవార్త:** పదోన్నతులో రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపడంతో 9, 10 తరగతుల విద్యార్థులకు విద్యాబోధన చేయబోమని తెలంగాణ రాష్ట్రంలో గ్రేడ్ 2 భాష పండితులు బుధవారం సహాయ నిరాకరణ చేపట్టినట్లు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మధు అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో తెలుగు, హిందీ, ఉర్దూ బాషా పండితులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బాషలను, సంస్కృతిని గౌరవిస్తూ చారిత్రకంగా ఇచ్చిన మాట, వెలువరించిన జీవోలు అలా ఉండగానే వాటిని అమలు చేయకుండా గ్రేడ్ 2 తెలుగు, హిందీ, ఉర్దూ బాషా పండితులకు పదోన్నతుల్లో నెలకొన్న సదిగ్గతను తేల్చకుండా కోర్టు కేసులను త్వరగా పరిష్కరించకుండా గ్రేడ్ 2 పండితులకు పదోన్నతుల ముచ్చట లేకుండానే ఇతర సంఘాల ఒత్తిడిలో ముందుకు వెళ్లడానికి అధికారులు నిర్ణయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. జాబ్ చార్ట్ మేరకు తాము పని చేయాల్సిన 6,7,8 తరగతుల వారికి మాత్రమే బోధన కొనసాగిస్తామని



స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వంలోని పెద్దలు ఈ సమస్యపై దృష్టి సారించి సమస్య పరిష్కారానికి ప్రత్యేక అర్డినెన్స్ తీసుకురావాలని కోర్టు తుది తీర్పుకు లోబడి పదోన్నతులు కల్పించడం ద్వారా సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. నాయకులు సునీల్, నామని మోహన్‌బాబు, బొడ్డుపల్లి వెంకట్, ఖయ్యాం, గణేస్, సత్యనారాయణ, వెంకట్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడితో మారుతున్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

## శిధిలావస్థ నుంచి ఆధునికతవైపు

## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్య

## కెసిఆర్ పాలనలో విప్లవాత్మక మార్పులు

## దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**కొండమల్లేపల్లి,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతంచేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం కొండమల్లేపల్లి మండలం గుడితండాలో రూ.6.03లక్షలతో పాఠశాలలో మన ఊరు మన బడి మొదటివిడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పఠశాలలు శిధిలావస్థకు చేరుకున్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి పేద మద్యతరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి విద్యాను అందిస్తుందని అన్నార.గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఈ ఏడాదినుండి ఇంగ్లీష్‌మీడియం విద్యతో పాటు మౌలిక సదుపాయాఉ, అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్ , డిజిటల్ క్లాస్‌రూంలు, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ ,ప్రహరిగోడ,తదితర సదుపాయాలకోసం లక్షల బడ్జెట్‌ను విద్యాకమి ఖాతాల్లో జమ చేసిందన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్య , సన్నబియ్యంతో మద్యాహ్న భోజనం , పౌష్టికాహారం, ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందజేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్,స్థానిక సర్పంచ్ నేనావత్ అంజలి రాంబాబు నాయక్, స్థానిక ఎంపిటిసి రజిత, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, నేనావత్ రాంబాబు నాయక్, ఎంపిడివో బలరాజ్‌రెడ్డి రమావత్ బాలు, నేనావత్ శంకర్ నాయక్, మధునాయక్, ఎంఈవో మాతృనాయక్, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు, ప్రధానోపాద్యాయుడు వాసికర్ల రమేష్, ఎస్ఎంసి చైర్మన్ కష్ట నాయక్, బొడ్డుపల్లి కష్ణ, పంగా లోలయ్య, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీపీ ముప్పాని ఆశ, జడ్పిటీసీ పుల్లారావు

**మోతె, పిబ్రవరి 1, ప్రభాతవార్త:**



మండలంలోని నామవరం గ్రామం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పిటీసీ పుల్లారావు, ఎంపీపీ ఆశ శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవితాలలో చీకట్లో వెలుగులు నింపడానికే మన ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చారని, ఎంతో మంది వృద్ధులు వయసు మీద పడివారి కంటిచూపు కోల్పోయి ఇతరులపై ఆదారపడాల్సి వస్తుందని, కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఎంతో మంతి పేద కుటుంబాలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి కార్పొరేషన్ స్థాయికి మించి కల్లద్దాలు అందజేస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యదికారి నాగరాజు, సర్పంచ్ యాదమ్మ, మల్సూర్, ఎంపీటీసీ దైద పుల్లమ్మ, ఎంపీఓ హరిసింగ్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు పాండవుల కృష్ణ, వార్డు మెంబర్లు , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షులుగా ఎర్ర విజయ్‌కుమార్



**దేవరకొండ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** సమాచార హక్కు వికాస సమితి 2005 దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా ఎర్ర విజయ్‌కుమార్‌ని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ పట్టణంలోని స్థానిక ఐబీలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎర్ర విజయ్‌కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు వికాస సమితి 2005 ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తగినంత సమయం కేటాయిస్తానని, సమితి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంతో తన వంతు బాధ్యతను నిర్వహిస్తూ సమితి నియమ నిబంధనలకు లోబడి, కమిటీ నిర్ణయాలు, రాష్ట్ర నాయకుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని, నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకులకు, దేవరకొండ నియోజకవర్గం కమిటీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్‌ఎస్పీని విమర్శిస్తే ఊరుకోం

**నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా॥ఆర్.ఎస్.ప్రవీన్ కుమార్‌పై కేటీఆర్ ఇచ్చిన స్క్రిప్ట్‌ను బట్టిపట్టి మీడియా ముందు తడబడుతూ మాట్లాడిన అచ్చంపేట శాసన సభ్యులు గువ్వల బాలరాజు ముందు తన నియోజకవర్గ సమస్యలపై కేసీఆర్, కేటీఆర్‌తో మాట్లాడే ధైర్యం తెచ్చుకోవాలని, ఆర్‌ఎస్పీని విమర్శిస్తే ఊరుకోమని బిఎస్పీ మండల అధ్యక్షుడు శాంతి కుమార్ అన్నారు.మరోసారి ఈ విధమైన వ్యాఖ్యలు చేస్తే తీవ్రపరినామాలను ఎదుర్కోవలసిఉంటుందని ఆయన హెచ్చరించారు.ఆర్ఎస్పి గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పటికీ ఇప్పటికీ మారిన గురుకుల పాఠశాలల పరిస్థితిని చూసి ఆయన పనితీరును గురించి , ఆయన పాత్రను గురించి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

# ఆర్‌డిఆర్‌ను పరామర్శించిన నాయకులు

**నూతనకల్, పిబ్రవరి 1, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా కొంతమంది వ్యక్తులు నాపై ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన వివికె బత్తుల సరిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సంఘ బంధం లెక్కలు, ఐకెపీ నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరగలేదని దానికి సంబంధించిన ఆదారాలు లిఖితపూర్వకంగా నా దగ్గర ఉన్నాయన్నారు. నాపై వ్యక్తిగత కక్షతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు తరచుగా ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు.




## డాక్యుమెంట్లు పోయినవి

నేను అనగా పొలిశెట్టి నిర్మల భర్త ఈశ్వరయ్య నా ఖాళీ స్థలంకు చెందిన 3886 ఆఫ్1992 నెంబర్ గల డాక్యుమెంట్ 15.1.2023న మా ఇంటి దగ్గర నుండి మోటార్ సైకిల్‌పై బస్టాప్‌కు వస్తుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలపగలరని మనవి.

**ఇట్లు : పొలిశెట్టి నిర్మల,భర్త ఈశ్వరయ్య,శ్రీమల్లికార్జున రైస్ ఇండస్ట్రీస్, నేరేడుచర్ల, సెల్: 9866232982**

## ప్రతి కార్మికుడు బీమా కార్డులో పేరు నమోదు చేసుకోవాలి



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పెయింటింగ్‌వర్క్ చేస్తున్న ప్రతి కార్మికుడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లేబర్ ఇన్సూరెన్స్ కార్డులో పేర్లు నమోదు చేసుకోవాలని రాజీవ్‌గాంధీ యూనియన్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్‌హుస్సేన్, ఐఎన్‌టియుసి నాయకుడు ముస్తఫాలు అన్నారు. బుధవారం లేబర్ ఇన్సూరెన్స్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఈ బీమా ద్వారా ఆర్థికసహాయం లభిస్తుందని విధిగా ప్రతి కార్మికుడు తమపేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ యూనియన్ సభ్యులు పున్నయ్య, మల్లయ్య,శ్రీరాములు, శ్రీను, కరీముల్లా, నగేష్, లక్ష్మయ్య, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వినియోగించుకోవాలి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మండల బి జెపి అధ్యక్షుడు సంకల మద్ది సత్యనారాయణరెడ్డి కోరారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో నర్సయ్యగూడెం, రామాపురంలలో ఆయుష్మాన్ భారత్ పథకం ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ అర్హులైన వారందరికీ వికెవైసి చేయించిన సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం 2018సంవత్సరంలో ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశపెట్టిందని, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాలాపన చేస్తుండగా బిజెపి పార్టీ ఒత్తిడి మేరకు తొలి జాబితా విడుదల చేసిందని అర్హులైన వారందరికీ ఈ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య చికిత్సలు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామ్మూర్తి, జూలూరు అశోక్, ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్‌రెడ్డి,కాల్వ సైదులు, తాళ్ల నరేందర్‌రెడ్డి, తాటికొండ పరమేశ్వర్‌రెడ్డి, కాంపెల్లి నారాయణరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, పెండెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పట్ల వార్డుల సభ్యులు శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండలంలోని ఎర్రగట్టుతండా, వెంకట్రామాపురం, మేళ్లచెరువు గ్రామాలలో బుధవారం కంటి వెలుగు శిబిరాలను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ పరిశీలించారు. కంటి వెలుగు పథకంపట్ల ముఖ్యంగా గ్రామాలలోని అన్ని వార్డుల సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గ్రామపంచాయితీ వార్డుల సభ్యులు తమ తమ వార్డులలో కంటి సమస్యలు ఉన్నవారిని గుర్తించి కంటి పరీక్షలు, ఆపరేషన్లు, మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందించేందుకు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, గ్రామీణప్రజలకు న్యాయం చేయడం కోసం వార్డుల సభ్యులు సమయం కేటాయించాలని కోరారు. కంటి వెలుగు పథకం మండలంలోని అన్ని గ్రామాలలో మండల ప్రజలందరికీ సక్రమంగా అందేవిధంగా వైద్యశాఖ,ఆరోగ్యసిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టడీ చైర్స్ అందజేత



హుజూర్‌నగర్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గ్రూప్-1 ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన పట్టణానికి చెందిన 10మంది విద్యార్థులకు స్థానిక గ్రంథాలయ చైర్మన్ పిన్నని సంపత్‌కుమార్ తన సొంత ఖర్చులతో వారు చదువుకోవడానికి వీలుగా స్టడీ చైర్స్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ త్వరలో జరిగే మెయిన్స్ ఎగ్జామ్స్‌లో కూడా ప్రతిభను చూపి విజయం సాధించాలని ఆకాంక్షించారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే తమ లక్ష్యాలను సాధిస్తారనిఅన్నారు.

## బహుజన్ పొలిటికల్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయండి

తిరుమలగిరి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఈనెల 11న హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే బహుజన్ పొలిటికల్ ఆవిర్భావ సదస్సును జయ ప్రదం చేయాలని తిరుమలగిరి మండలకేంద్రంలో సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. బహుజన్ పొలిటికల్ జిల్లా కోఆర్డినేటర్ నారబోయిన వెంకట్‌యాదవ్, బహుజన్ కమ్యూనిస్ట్‌పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య మాట్లాడుతూ బహుజన్ కమ్యూనిస్ట్‌పార్టీ, బహుజన్ లెఫ్ట్‌పార్టీ, సిపిఐఎంఎల్ ప్రజాపోరు ఆవిర్భావ సదస్సు పార్టీల సంస్థల వ్యక్తులు, శక్తులు నివేదికలో భాగస్వాములుగా ఉండి ఈ దేశంలో బ్రాహ్మణ, అగ్ర వర్ణ కులాలను కూల్చి దళిత, బహుజనులు రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు. అందుకే మేధావులు, బహుజనులు పొలిటికల్ సెంటర్ వారి ఆలోచనలు జోడించి ఈనెల 11న సమావేశం ఏర్పాటు చేశామన్నారు. 11 న జరిగే పొలిటికల్ బహుజన్ సభకు తుంగతుర్తి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి.అబ్బాస్, ఎండి.రఫీ,కొమరన్న, లింగస్వామి, వెంకన్న ,ప్రసాద్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంచీలు ఏర్పాటు

తిరుమలగిరి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలకేంద్రంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలను భక్తుల సౌకర్యార్థం తిరుమలగిరిలోని పాత ఊరిలో, ముత్యాలమ్మ గుడి దగ్గర, ఎక్స్‌రోడ్డులోని కట్ట మైసమ్మ గుడి దగ్గర సెంటర్‌లలో నాలుగు బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్ తెలిపారు. దాత డా.సురేష్‌కుమార్ బహూకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రంగుల ప్రపంచాన్ని చూడలేని పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డా.కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 6, 21వ వార్డుల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కంటి సమస్యతో బాధపడేవారు కంటి వెలుగు శిబిరానికి వచ్చి తమ కళ్లను పరీక్షించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీపరిధిలోని అన్ని వార్డుల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పుష్ప, సృజన, సుష్మ, మల్లిక, కౌన్సిలర్లు రామగోపి, గాయత్రి భాస్కర్, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, స్వాతి, వరలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల మోటార్ సైకిళ్లు ఇవ్వాలి



హుజూర్‌నగర్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

కార్మికశాఖ మంత్రి చామకూరి మల్లారెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు మోటార్‌సైకిళ్లను ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పతల వెంకన్న కోరారు. బుధవారం పట్టణంలో జరిగిన శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘ పట్టణ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మంత్రి మల్లారెడ్డి భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటార్‌సైకిళ్లు ఇస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయనందున రాష్ట్రకమిటి పిలుపు మేరకు ఈనెల 7న మల్లారెడ్డి ఇంటికి రాయబారానికి జిల్లా వ్యాప్తంగా కార్మికులు కదిలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి రాములు, ముస్తఫా, నరేష్, వేణు, నాగుల్‌మీరా,మల్లేశ్వరరావు, సురేష్,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసి అంధత్వ నివారణ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని 4వవార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందని, వృద్ధులు ఇతరులపై ఆధారపడి జీవించకుండా కంటిపరీక్షలు ప్రభుత్వం చేయిస్తుందని పేర్కొన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు ఉచితంగా అందజేస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కౌన్సిలర్ షేక్ బాషా, వైద్యాధికారులునాగిని, నవ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ రియాజ్, పోలగాని భరత్‌కుమార్, రూపాని ఉదయ్, ఆర్‌పిలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని వినతి



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల రెవిన్యూపరిధిలోని సర్వేనెం.243, 244, 253లో గల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని బుధవారం నిరుపేద సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీపరిధిలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిని ప్రజోపయోగ అవసరాల నిమిత్తం వినియోగిస్తూ ఇండ్లస్థలాలకు కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వాసా పల్లయ్య, వాసా కరుణాకర్,సయ్యద్ హుస్సేన్, లక్ష్మి, షేక్ సైదాబి, జుబేదా, షేక్ మీరాబి, షరీఫా, గౌసియా, పర్వీన్, హుస్సేన్, ఖాజాబి, ఫాతిమ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులసంఘం జిల్లా కార్యదర్శి కొండపల్లి వరలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం ఆమె నేరేడుచర్లలో మధ్యాహ్న భోజన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన భోజన కార్మికుల గౌరవ వేతనం పెంపు నేటి వరకు అమలు కావడంలేదని విచారం వ్యక్తం చేశారు. గత అక్టోబర్ నుండి పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచవలసిన మెనూ ఇంత వరకు పెంచలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నప్పటికీ కేవలం బియ్యం మాత్రమే ఇస్తూ మిగతా ఖర్చుల కోసం విద్యార్థికి రూ.4.95పైసలు మాత్రమే ఇస్తున్నారని అవి ఏమాత్రం సరిపోవడం లేదని, ప్రభుత్వం కోడిగుడ్డుకు రూ.5లు ఇస్తుందని, ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ.6.50పైసలు ఉందని, ఆ భారం అంతా మధ్యాహ్న భోజన కార్మికులపై పడుతుందన్నారు. సబ్సిడీపై గ్యాస్ అందించాలని, అంగన్‌వాడీలలాగా మధ్యాహ్న భోజన కార్మికులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మంగమ్మ, సోమమ్మ, మొగిలిచర్ల రుద్రమ్మ, ముత్తమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 18వ వార్షిక కళ్యాణమహోత్సవం





**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 1:** హాలియా మున్సిపాలిటీలోని సాగర్ ఎడమ కాల్వ పక్కన ఉన్న శ్రీశ్రీశ్రీ గోవిందమాంబదేవి సమేత శ్రీమద్విరాట్ పోతులూరి శివవీరబ్రహ్మేంద్రస్వామి 18వ వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే సుప్రభాత సేవ, గణపతి పూజ, మూల విరాటులకు పంచసూక్త పారాయణంతో పంచామృతా భిషక్తాలు, విష్ణుసహస్రనామ పారాయణం, కళ్యాణ మూర్తులకు అభిషేకం, బిందె తీర్థం, ఎదురుకోళ్ల తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా భక్తుల నడుమ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదే విధంగా మధ్యాహ్నం మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం హాలియా పురవీధుల్లో కోలాటాల నడుమ, డప్పు వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చెన్నోజి మోహనాచారి, నారోజు సత్తయ్యచారి, కలకుంట్ల కోటాచారి, మేలోజి సత్యనారాయణ, మునగాల శ్రీనివాసచారి, బొడ్డుపల్లి శంకరాచారి, సోనగంటి రవీంద్రచారి, సోనగంటి సాగారాచారాణ, మేలోజు శ్రీనివాసఖచారి, కటకం శంభయ్యచారి పాల్గొన్నారు.

# కారు-బైక్ ఢీకొని తల్లి,కొడుకు మృతి





**పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి01,(ప్రభాతవార్త):** ప్రమాదావశాత్తు తవేర కారు-బైక్ ఢీకొని తల్లి,కొడుకు మృతి చెందిన సంఘటన మండలంలోని కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై చిల్కమర్రి స్టేజీ వద్ద బుధవారం నాడు ఉదయం సమయంలో చోటు చేసుకుంది. గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో గంజి వెంకాయమ్మ 35సం,గంజి గణేష్ 19సం,ఇద్దరు కూలీపనులు చేసుకుంటు జీవనం కొనసాగిచుకుంటున్నారు. వీరి స్వంత ఊరు అగు ప్రకాశం జిల్లా కొప్పరం మండలం,సంతమావులూరు వెళ్లి తిరిగి వస్తుండగా పెద్దవూర వైపు నుండి వస్తున్న తవేర కారు మోటర్ బైక్ పై వెళ్తున్న వ్యక్తులను మార్గమధ్యలో తావేర కారు ప్రమాదావశాత్తు బైక్‌ను ఢీకొట్టడంతో వెంకాయమ్మ,గణేష్ తలకు బలంగా గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గుడిపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలాన్నికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. మృతున్ని వెంకాయమ్మ భర్త ఎలమంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నన్నట్లు గుడిపల్లి ఎ.రంజిత్‌రెడ్డి తెలిపారు.

## వార్త కథనానికి స్పందించిన అధికారులు

### రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టిన యంత్రాంగం

**రామన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త**

"రోడ్డు అలా వేస్తున్నారు-ఇలా పగుళ్ళు పడుతూనే ఉన్నాయి" అనే శీర్షికతో బుధవారం కథనాన్ని ప్రచురించడంతో ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. పట్టణంలోని ప్రసన్నారత్నాకర్ ఫిల్లింగ్ స్టేషన్ ఎదుట రెండు మార్లు పగుళ్ళు ఏర్పడటంతో ప్రభాతవార్తలో పూర్తి వివరాలతో కథనాన్ని ప్రచురించగా బుధవారం తిరగి అదే స్థానంలో వేసిన రోడ్డును తొలగించి మళ్ళీ రోడ్డును వేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ భవన నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచి

**రామన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త**

మండలంలోని వెల్లంకి గ్రామంలో హెచ్.పి.సి.ఎల్ కంపెనీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణపు పనులను బుదవారం గ్రామ సర్పంచి ఎద్ల మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 19 లక్షల రూపాయల వ్యయంతో కంపెనీ వారు అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని, హెచ్.పి.సి.ఎల్ కంపెనీ యాజమాన్యానికి ఆయన కృతజతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నగేష్, భార్గవి, అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ప్రతిష్టా మహోత్సవాలు

**రామన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త**

మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి, శ్రీ గణపతి, సుబ్రమణ్య స్వామి, ఆంజనేయ స్వామి, ధ్వజస్తంభం, నవగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఈ నెల 1నుండి 3వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ ఏళ్ళ నాగమణిబుచ్చిరెడ్డి బుదవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మొదటి రోజు విఘ్నేశ్వర పూజ, పున్యావచనం, పంచకావ్యప్రాసన, రుత్విక్ దీక్షాధారణ, అంకురార్పణ, యాగశాలల ప్రవేశన, అగ్నిప్రతిష్టాపన, యాగశాలల జలదివాసము, నీరాజన, మంత్రపుష్పార్పణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 3వ రోజు శ్రీ విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి వారి కరకమలములచే విగ్రహ ప్రతిష్టాన కార్యక్రమం జరుగన్నుట్లు ఛైర్మన్ వివరించారు.

## కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి



**చిట్యాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసి, మున్సిపల్ కౌన్సిలర్ శేపూరి రవీందర్ అన్నారు. బుధవారం బిజెపి జిల్లా నాయకులు పల్లపు బుద్దుడును మర్యాదపూర్వకంగా కలిసి ఆర్టిస్టులు, కళాకారులు సన్మానించారు. రవీందర్ మాట్లాడుతూ ఆర్టిస్టులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం తరపున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించాలని అదే విధంగా వారి వృత్తికి సహాయంగా రూ. 10 లక్షలు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య కాలంలో నార్కెట్‌పల్లి మదన్ ఆర్ట్స్ వారి తండ్రి చనిపోయిన సందర్భంగా వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్టులు ముప్ప భగవంత్‌రెడ్డి, గుంటోజు శ్రీను, నరేష్, బిజెపి నేతలు ఇమ్మడి విజయ్, శివరాత్రి కొండల్, రావుల వెంకన్న, పాకాల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



పట్టణంలోని 3వ వార్డుకు చెందిన నూనె లింగమ్మ మృతి చెందగా చిట్యాల మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి లింగమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. లింగమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, దాసరి నరసింహ, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, సాగర్ల గోవర్ధన్, గంట శ్రీనివాస్‌రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, గోలి భాస్కర్, నూనె శ్రీనివాసులు, వల్లమల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి లింగమ్మ మృతి పట్ల నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.

## గంగమ్మతల్లి గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 1:** హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా వెలసిఇన గంగమ్మతల్లి గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గంగమ్మతల్లి కమిటీ నిర్వాహకులు తెలిపారు. బుధవారం గంగమ్మతల్లి సన్నిధిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దగొల్ల నడ్డి రామచంద్రయ్యయాదవ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులై కృషి చేసి తమవంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. అదే విధంగా అమ్మవారి సన్నిధిలో వేసిన బోరు, మోటారు ఖర్చుకు జానపాటి శివధనలక్ష్మి దంపతులు 30వేల రూపాయలను కమిటీ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం శివను పట్టువస్త్రాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, గౌని సుదారాణిరాజారమేష్‌యాదవ్, పిల్లి చంద్రశేఖరఅంజనేయులు, చిలకల కాశి, మనాది రవి, బూడిద గోవిందు, కొట్టే సైదులు, గంధం రామయ్య, కిలారి కృష్ణ, కొండల్, జవ్వాజి బిక్షం, రాజశేఖర్, సైదులు, కోటేష్, శరత్, కూరాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లీం కుటుంబానికి ఏకే పౌండేషన్ ఛైర్మన్ సహాయం



**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 1:** అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన పేద ముస్లీం కుటుంబం షేక్ జానీమస్తాన్‌బీ వృద్ధ దంపతులకు ఏకే పౌండేషన్ ఛైర్మన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ సహాయాన్ని అందజేశారు. వృద్ధ దంపతుల ఇళ్ల శిథిలావస్థలో ఉండి ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారు కొత్తగా చిన్న రూం వేసుకోవడానికి తనవంతుగా రేకులను ఇప్పించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ జానీ, జానీ, ఆర్‌టీసీ గౌస్, సయ్యద్‌ఖానన, హఫీజ్, మునీర్, కరీంన, అల్లి, ఐతగోని మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు శివాలయ అభివృద్ధికి విరాళం అందజేత

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 1:**



అనుముల మండలం పేరూరు గ్రామంలోని అత్యంత పురాతనమైనటువంటి శ్రీస్వయంభూసోమేశ్వరస్వామి దేవాలయం ఆధునిక నూతన నిర్మాణం కోసం ఒబులేని సుబ్బారావు బుధవారం కమిటీ నిర్వాహకులకు 5,00,116 రూపాయల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వమించి స్వయంభూసోమేశ్వరస్వామి 5లక్షల రూపాయలను దేవస్థానం ఛైర్మన్ రాయనబోయిన రామలింగయ్యయాదవ్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఎం అంజనేయులు, సర్పంచ్ యడవల్లి సుధారాణి, కె.నాగరాజు, చుండ్రు భాస్కర్‌రావు, జానపాటి రామలింగయ్య, యడవల్లి శంకర్, పూజారి మోహనశర్మ, సాంబయ్య, రికార్డు అసిస్టెంట్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో సువర్ణ అధ్యాయం మొదలైంది

*అనంతగిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

రా ష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్య ంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమంలో విద్యా వ్యవస్థలో సువర్ణ అధ్యాయం మొదలైందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ. 26 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశాయన్నారు. పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థులు, ఉపా ధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యంగా పెట్టుకుని మన ఊరు - మన బడి పథకంతో పాఠశాలల రూపురేఖలు మారుసు_్నారన్నారు. లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలల్లో బాల బాలికలకు మరుగుదొడ్లు, వంట శాలలు, విద్యుత్ సదుపాయం, ఫ్యాన్లు, ప్రహారీగోడలు, ఆట స్థలం, వంట గది, భోజనశాల, విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఫర్నిచర్ ఇలా



కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస రావు, బిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, పంచాయితీరాజ్ డీఈ సతీష్‌బాబు, ఎంఈవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అరుదైన గౌరవం దక్కించుకున్న సనా ఇంజనీరింగ్ కళాశాల

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



అఖిల భారత సాంకేతిక విద్యా సలహాదారుల ఆహ్వాన ం మేరకు పౌర ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ పవర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అగ్నితత్వ కాన్ఫరెన్స్‌లో భాగంగా జనవరి 28 నుండి 31 వరకు బెంగుళూరులో జరిగిన సమావేశం, ఎగ్జిబిషన్ సదస్సులో భాగంగా సన ఇంజనీరింగ్ కళాశాల నుండి ప్రముఖ సాంకేతిక సలహాదారుడు మేకల రామారావు పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్యంగా ఎనర్జీ ఫర్ లైఫ్ ఎగ్జిబిషన్ ప్రముఖ సంస్థలు ప్రదర్శించిన మార్కెట్ మోడల్స్‌ను, ఆ మోడల్స్ ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని ఎలా తగ్గించగలుగుతాయని ప్రముఖ స్టార్టప్ సలహాదారుడు మతి నాగేశ్వరరావు విశ్లేషించారు. ఈ సదస్సు ద్వారా ప్రముఖ విషయాల మీద ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాల్లపల్లి గాంధీ విద్యార్థులకు విశ్లేషంగా వివరించారు.

## ఆయుష్మాన్ భారత్ జనారోగ్య యోజన పథకంపై అవగాహన

*చిట్యాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



బిజెపి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, బిజెపి యూత్ లీడర్ గుండాల నరేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ జనారోగ్య యోజన పథకంలో భాగంగా పేద ప్రజలకు రూ. 5 లక్షల వరకు ఉచితంగా వైద్యాన్ని అందించే పథకాన్ని బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెం గ్రామంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి హెల్త్ కార్డులకు సంబంధించిన కేవైసీ అప్‌డేట్ చేయించడం జరిగింది. ఇందులో 1378 రకాల రోగాలకు సంబంధించి ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం, భారత ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కూరల శ్రీను, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిట్టా కృష్ణ, ఇమ్మడి విజయ్, లింగయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వేతన జీవులను వంచించిన కేంద్ర ప్రభుత్వం


*చిట్యాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితినరి స్వల్పంగా పెంచి మధ్యతరగతి, వేతన జీవులకు భారీ ఊరట పేరుతో ప్రచారం చేసుకోవడం సమంజసం కాదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్ అన్నారు. పాత, కొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాత పన్ను విధానాన్ని ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైందన్నారు. పరోక్ష పన్నుల ద్వారా వేతనాల నుండి ఆదాయాన్ని రాబట్టుకుంటున్న ప్రభుత్వం వేతనాలపై భారీగా పన్ను వేయడమే అర్థరహితం. కార్పోరేట్లు, ధనికులకు అధిక పన్ను రాయితీ ఇచ్చిన ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి ఉద్యోగులకు ఏ మాత్రం ప్రయోజనం కలిగించలేదన్నారు. కొత్త పన్ను విధానంలో పన్ను రాయితీ రూ. 5 లక్షల నుండి 7 లక్షలకు పెంచారు కానీ కొత్త విధానంలో ఎలాంటి మినహాయింపులు ఉండవనా ్నరు. అధికాదాయ వర్గాలకు మాత్రమే ఇది కొంత మేరకు ఉపయోగకరం. తక్కువ వేతనాదాయ వర్గాలు వినియోగించుకుంటున్న పాత పన్ను విధానంలో స్టాండర్డు డిడక్షన్ రూ. 2.50 లక్షల నుండి రూ. 3 లక్షలకు పెంచడం నామమాత్రమే. పొదుపు మొత్తాలపై రాయితీని రూ. 1.50 లక్షలను అలాగే కొనసాగించారు. 2014కు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిజెపి డిమాండ్ చేసిన స్టాండర్డ్ డిడక్షన్ రూ. 5 లక్షలు గానీ పొదుపు మొత్తాలపై రూ. 3 లక్షలకు పెంచాలన్న డిమాండ్ కానీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల తరువాత కూడా అమలు చేయలేదు. స్లాబ్ రేట్లు సవరణ కూడా స్వలంగానే ఉంది. ఈ బడ్జెట్ ద్వారా ధరలు ఏ మాత్రం తగ్గే అవకాశం లేదు. మొత్తంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన బడ్జెట్ సగటు వేతన జీవులకు ఏ మాత్రం సంతృప్తిని కలిగించలేదని అభిప్రాయపడ్డారు.

## ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల,్ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన నూనె లింగమ్మ పార్థీవదేహానికి బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాలి లక్ష్మీనర్సయ్య, గాలి చంద్రయ్య, తులసి, వెంకులు తదితరులు పాల్గొన్నారు.



## రూ. 25 వేలు ఆర్థిక విరాళం

*నడిగూడెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో అన్నదానంలో భాగంగా భోజనశాల నిరా ్మణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన వందనపు కృష్ణమూర్తి, పద్మావతి దంపతులు బుధవారం రూ. 25 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. అన్నదానం చేసేందుకు భోజనశాల నిర్మాణం అవసరం ఉన్నందున దాతల సహకారం తీసుకుంటున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, రాజశేఖరశర్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా ఇంటి పన్నులు వసూలు చేయాలి

*మునగాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



మార్చి 20వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయితీ అధికారి ఎన్. యాదయ్య గ్రామపంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటి పన్నుల వసూలు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో భూపాల్‌రెడ్డి, ఇంచారి ్జ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తా

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



పేద మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని బిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 27వ వార్డులో బిఆర్ఎస్ కార్యకర్త రేష్మ వివాహం సందర్భంగా కానుకగా రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి మాట్లాడారు. పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలకు అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటే వారికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజియా, జానీభాయ్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుల సంతాపం

*నడిగూడెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యలకా నారాయణరెడ్డి(94) బుధవారం మృతి చెందాడు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటన్నారు. ఆ సంఘం నాయకులు ఖలీల్ అహ్మద్, రాంబాబు, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అంజయ్య తదితరులు సంతాపం తెలిపారు.

## దేశ నిర్మాణమంతా పాఠశాల తరగతి గదిలో పురుడు పోసుకుంటుంది

**మునుగోడు, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

మన ఊరు - మన బడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్స్ స్థాయిలో ఆధునికీకరించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దేశ నిర్మాణమంతా తరగతి గదిలోనే పురుడు పోసుకుంటుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మన ఊరు - మన బడి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రాష్ట్రంలోని 26065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 19,84,167 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొనసాగింపుతో పాటు దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని



ప్రవేశపెట్టి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు మౌళిక వసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడిందన్నారు. అందులో భాగంగా మునుగోడు మండల కేంద్రంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో మౌళిక వనరుల బలోపేతం పనులు రూ. 91,60,000 నిధులతో ఆయన ప్రారంభించారు. అనంతరం రూ. 25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, బొడ్డు శ్రావణి, ఈద నిర్మల శరత్‌బాబు, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీడీవో జానయ్య, సూపరింటెండెంట్ రామకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ కొండపల్లి వెంకన్న, వైస్ చైర్మన్ బండారు లింగమ్మ, ప్రధానోపాధ్యాయులు దొడ్డపాటి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, వనం సురేష్, గ్రామపంచాయితీ పాలకవర్గం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలు

**మర్రిగూడ, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**



రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కలిగిన ప్రతి నిరుపేదకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 3న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. కౌలు రైతులు తెలంగాణ రైతు సంఘంలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గిరి వెంకటయ్య, గడగోటి వెంకటేష్, ఏర్పుల దుర్గమ్మ, పగిళ్ల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ సభ్యులకు ప్రత్యేక స్త్రీ నిధి రుణాలు

**నాంపల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర మహిళా సంఘ సభ్యులకు స్త్రీ నిధి వివిధ పథకాల ద్వారా స్త్రీ నిధి రుణాలు అందజేస్తున్నట్లు స్త్రీ నిధి తెలంగాణ అధ్యక్షురాలు ఇందిర పేర్కొన్నారు. సువిధ పథకం ద్వారా రూ. 40 వేలు, ప్రగతి రుణం కింద రూ. 40 వేల నుండి 75 వేలు వరకు, అక్షయ రుణం ద్వారా రూ. 75 వేల నుండి రూ. 1.25 లక్షలు, సౌభాగ్య రుణం పథకం కింద రూ. 1.25 లక్షల నుండి 3 లక్షల వరకు అందజేయనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రికల్ ఆటోలకు రూ. 3 లక్షల వరకు రుణం, ల్యాప్‌టాప్‌కు రూ. 35 వేల వరకు, కోడి పిల్లల పెంపకంకు రూ. 2.91 లక్షలు, పెరటి కోళ్ల పెంపకం రూ. 22 వేల వరకు, కొత్త ద్విచక్రవాహనాలకు రూ. 75 వేలు, ఇంటి మరమ్మత్తులకు రూ. 75 వేల వరకు, జెనరిక్ మెడిసిన్ దుకాణాలకు రూ. 3 లక్షల వరకు, చిన్న మాట్ దుకాణాలు రూ. 3 లక్షల వరకు రుణం, గొర్రె, పొట్టేలు పిల్లల పెంపకం రూ. 73,500, సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు లక్ష రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. స్త్రీ నిధి సమస్త ప్రారంభంలో రుణాలపై విధించిన వడ్డీ రేట్లు 14 శాతం ఉండేదని క్రమేణా వడ్డీ రేట్లు తగ్గించి ప్రస్తుతం 11 శాతం వడ్డీ అనగా నెలకు రూ. 100కు రూ. 092 పైసలు 2021, జూన్ 1 నుండి అమలులో ఉందన్నారు.

## విద్యతోనే దేశాభివృద్ధి

**శాలిగౌరారం, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**




విద్యతోనే దేశాభివృద్ధి జరుగుతుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇటుకలపహాడ్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్‌ను దాత గ్రామ సర్పంచ్ అల్లి సైదులుతో కలిసి యానాల మోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఏర్పడినందున విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించాలన్నారు. శాలిగౌరారం లయన్స్ వారు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ ఎ.ర శంభులింగారెడ్డి, శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, కోశాధికారి మారోజు వెంకటాచారి, క్లబ్ సభ్యులు చిర్రబోయిన శ్రీనివాస్, గుండ్ల రామ్మూర్తి, దామెర్ల శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నోముల ఏడుకొండలు, మాచర్ల యాదయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నాగరాజు, నాగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా చలమల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**మర్రిగూడ, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన మర్రిగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరవంగి శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర టిపిసిసి కోఆర్డినేటర్ మంద నరసింహగౌడ్, మాధగున్ మహేష్‌గౌడ్, బేత వెంకటేష్, పంతంగి సుధాకర్, రమేష్, వెన్నమేని సుధాకర్‌రావు, మాదగోని కృష్ణయ్య, జిల్లా శంకర్, కార్య నరసింహ, బండి హనుమంతు, కారు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

మున్సిపాలిటీ పరిధిలోని3 47వ వార్డు విద్యానగర్‌లో రూ. 65 లక్షల వ్యయంతో ఆధునికీకరించిన విద్యాసాగర్ అమృత్ పార్కును ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమీషనర్ రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుంకరి మల్లేష్‌గౌడ్, కటికం సత్తయ్యగౌడ్, బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, నేతి రఘుపతి,



ఫరీదుద్దీన్, సింగం లక్ష్మి, జమాల్‌ఖాద్రి, కౌన్సిలర్లు ఖయ్యూంబేగ్, పున్న గణేష్, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, బోయినపల్లి శ్రీనివాస్, మహ్మద్ సమీయుద్దీన్ ఇబ్రహ్యం, వట్టిపల్లి శ్రీనివాస్, ఊట్కూర్ వెంకటరెడ్డి, మహ్మద్ బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

**కనగల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

మండలంలోని కనగల్, దోరేపల్లి గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం బుధవారం కొనసాగింది. బుధవారం కనగల్‌లో 140 మందికి, దోరేపల్లిలో 145 మందికి పరీక్షలు నిర్వహించి వరుసగా 12, 20 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కనగల్‌లో నలుగురిని, దోరేపల్లిలో 17 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. అదే విధంగా కనగల్‌లో 11 మందికి, దోరేపల్లిలో ఐదుగురికి కంటి అద్దాలు ఆర్డర్ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఆఫీసర్ చేతన, డిఈవో అమూల్య, మెడికల్ ఆఫీసర్ వరూధిని, సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌తో పారిశ్రామికవేత్తలకే లబ్ది

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి ఏమీ చెప్పలేదన్నారు. అలాగే పేద, గ్రామీణ కూలీలు, ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం గురించి కూడా కేంద్రం తీరు సరిగ్గా లేదని విమర్శించారు. కొన్ని ప్రాథమిక సందేహాలకు కూడా సమాధానం రాలేదని వారు పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు మాత్రమే లబ్ది చేకూర్చేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరిగిపోవడంపై పరిష్కార మార్గాన్ని చూపలేదని, విద్య, వైద్యం, ఉపాధిపై ఒక స్పష్టత లేదన్నారు. వాస్తాతుర్యాన్ని మాత్రమే వారు ప్రదర్శించారని, పేదల కోసం ఏమీ ప్రకటించలేదని విమర్శించారు. బడ్జెట్ లబ్ది కేవలం బడా పారిశ్రామికవేత్తలకు మాత్రమే ఇచ్చారన్నారు. ద్రవ్యోల్బణంతో పోల్చి చూస్తే ఆదాయపు పన్ను పరిమితి తక్కువగా పెంచారని గుర్తు చేశారు. ఇది పూర్తిగా కార్మిక, పేద బడుగు బలహీనవర్గాల వ్యతిరేక బడ్జెట్ అని అంకెల గారడీలా ఉందని వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దేశంలోని కోట్లాది మంది అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు లేవన్నారు.

## మౌన దీక్షకు తరలిన విఆర్ఎలు

**నడిగూడెం, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్ఎలు హైదరాబాద్‌లో మౌన దీక్ష చేపట్టగా బుధవారం మండలం నుండి పలువురు విఆర్ఎలు తరలివెళ్లారు. పే స్కేల్ ఇవ్వాలని, విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని విఆర్ఎలు దీక్ష చేపట్టారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని మండల విఆర్ఎల సంఘం అధ్యక్షుడు బండారు వెంకటేశ్వర్లు కోరారు.

## 5న అయ్యప్ప స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం

**అనంతగిరి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలోని తెలంగాణ శబరిమల శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి వాసు, కోదాటి హితేష్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యారాధాన, మంగళ వాయిద్యాలతో దేవాలయం, యాగశాలకు మామిడి తోరణ అలంకరణ, గణపతి పూజ. పుణ్యాహవచనం, దీక్షా కంకణధారణ, మంటపారాధన, రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# కమనీయం..రమణీయం..శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణం

### ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో బుధవారం స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా కమనీయంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీలక్ష్మీ నారాయణస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా గత అయిదు రోజులుగా కార్యక్రమాలు జరుగు తుండగా బుధవారం కల్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఏకాదశి సందర్భంగా స్వామివారికి అభిషేకం, కల్యాణ మండపస్థాపన, పందిరి పూజ, గోపూజ, శ్రీలక్ష్మీనారాయణస్వామి పారాయాణం,అనంతరం ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం, వడిబియ్యం కలుపుట, స్వామివారికి ఎదుర్కోళ్లు, సాయంత్రం గరుడ ముద్ద వేయుట, అనంతరం స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించి అన్నదానం నిర్వహించారు. దేవాలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ది చేస్తానని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. స్వామి వారికి కల్యాణోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ లోని బిఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. జడ్పీటిసి తరాల బలరామ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహార్, కాపుగంటి గోపి, కోమటి నర్సింహ, మీలా వేణుమాధవ్, ఒరుగంటి రమేష్, కోమటి భాస్కర్, గుండు వెంకన్న, రెడ్డిపల్లి సైదులు, కాపుగంటి కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.




దేవాలయ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే చిరుమర్తి..
మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ వసతులు- ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి వసతులను కల్పించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ముందుకు వచ్చిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా బుధవారం నార్కట్‌పల్లి , ఎల్లారెడ్డి గూడెం గ్రామాలలో ఆధునిక వసతులతో రూపుదిద్దుకున్న మండల పరిషత్ పాఠశాలలను ప్రారంభించారు. ఈ సంతర్భంగా వారు మాట్లాడుతూ ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన బోధన అందిస్తూనే ...మరో వైపు వసతుల కల్పన చేపట్టడం అభినందనీయమని అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 28 లక్షలతో నిర్మించిన పాఠశాలలను, 36 లక్షల రూపాయలతో మౌళిక వసతులను కల్పించినట్లు వారు తెలిపారు.విద్యార్థులకు ఇప్పటికే ఇంగ్లీష్ మీడియంలో బోధన కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.డిజిటల్ క్లాసులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సానిటేషన్ కిట్స్ కూడా ప్రభుత్వం సరఫరా చేస్తుందని వారు అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని సనూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు ఐఐటి ర్యాంకులు, ఎంబిబిఎస్ సీట్లు సాధించి అత్యున్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కుష్బూగుప్త,జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,ఎమ్మార్వో మురళి మోహన్, ఎంపిడిఒ యాదగిరి, ఎంఈఓ కుకుట్ల నర్సింహ్మ,ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు మేడి పుష్పలత శంకర్, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు,వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మార్కెట వైస్ చైర్మన్ కొండూరు శంకర్, ఎంపిటిసిలు దుబ్బాక పావని శ్రీధర్, పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ,పిఎసిఎస్ చైర్మన్‌లు కసిరెడ్డి మధుసుధన్ రెడ్డి, సార శంకర్,మార్కెట డైరెక్టర్ బొబ్బల మల్లేష్, దేవేందర్, దాచెపల్లి రవి, టీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు దోనపాటి విష్ణుమూర్తి,వడ్డెభూపాల్ రెడ్డి, కిట్టు, శివ, రాగిరి శివశంకర్, నడింపల్లి నరేశ్, బొబ్బిలి మల్లేష్, నడింపల్లి మహేష్, ప్రధానో పాధ్యాయులు రఘునందన్ రావు,వార్డు సభ్యులు పుల్లెంల మహేశ్, చాంద్ పాషా, బాజ మురళి తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ పేరు మార్చొద్దంటూ ఆందోళన

### భారీగా తరలిన గ్రామస్తులు

### డిఇఓ హామీతో ఆందోళన విరమణ

డిండి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

డిండి మండలంలోని కందుకూరు ప్రాథమిక పాఠశాల పేరును మార్చొద్దంటూ ఆ గ్రామస్తులు బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈమేరకు మండల కేంద్రంలో కందుకూరు గ్రామస్తులు, యువకులు పార్టీల కతీతంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల స్కూల్ పేరును మార్చొద్దంటూ ఆందోళన చేపట్టారు. తొలుత మండల తహశీల్దార్ ప్రశాంత్‌కు కందుకూరు సర్పంచి వానం మౌనికానరేందర్‌రెడ్డి, ఎంపిటిసి ఉప్పుగంటి శ్రీదేవి ప్రశాంతరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక జాతీయ రహదారిపై 765పై గ్రామస్తులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు.ఈ పాఠశాలకు సంబంధించిన గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు అనంతరం ఉమ్మడి కందుకూరు గ్రామ పంచాయతీలో నుండి శాంతిగూడెం, నిజానగర్ గ్రామపంచాయతీలో ఏర్పడ్డాయి. గతంలో 1990 నుండి పాఠశాల కందుకూరు గ్రామంతో ముడిపడి ఉండి ఈ పాఠశాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే రామశర్మ మరి కొంతమంది గ్రామస్తులతో స్వచ్ఛందంగా స్థలాన్ని ఏర్పాట్లను అందించి పాఠశాల ఏర్పాటు చేయగా జిల్లా పరిషత్ హై స్కూల్ కందుకూరుగా ఎప్పటికీ కొనసాగుతుంది మీ హై స్కూల్లో చదివిన ఎంతోమంది ప్రయోజకులై ఉద్యోగరీత్యా స్థిరపడి ప్రజాప్రతినిధులుగా పనిచేస్తున్న ఎంతోమంది ఉన్నటువంటి కందుకూరు పాఠశాల గ్రామపంచాయతీల ఏర్పాటు అనంతరం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన గ్రామాలకు సంబంధించిన హద్దుల పేరుతో ఏకపక్షంగా అధికారులు సర్వే నిర్వహించి కందుకూరు హై స్కూల్ శాంతి గూడానికి గ్రామానికి కేటాయించారు. అధికారికంగా ప్రభుత్వానికి సంబంధించిన విద్యాధికారులు పాఠశాల కందుకూరు హైస్కూల్‌గా ఉన్నటువంటి పాఠశాలను శాంతిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్‌గా మార్చాలని జిల్లా విద్యాధికారి నుండి ఇటీవల పాఠశాలకు, సర్పంచ్ గారికి ఆదేశాలు వెల్లడంతో ఈ వివాదం నడుస్తోంది.




### స్తంభించిన ట్రాఫిక్...

పాఠశాల పేరును మార్చొద్దంటూ గ్రామస్తులు ఆందోళన చేస్తుండటంతో హైవేపై పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో పోలీసులు రంగ్రప్రవేశం చేసి ఆందోళనకారులతో మాట్లాడినా ప్రయోజనంలేకుండా పోయింది. తమకు జిల్లా విద్యా శాఖాధికారి హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని భీష్మించడంతో పోలీసులు డిఈఓతో మాట్లాడించి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. దీంతో సిఐ పరుశురామ్, ఎస్ఐ సురేష్‌ల ఆధ్వర్యంలో హైవేపై ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ వెంకటయ్య, సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనొద్దీన్, బిజెపి కాంగ్రెస్ సిపిఐ టిఆర్ఎస్ అన్ని పార్టీల నాయకులు, కందుకూరు గ్రామ ప్రజలు, గ్రామ యువకులపాల్గొన్నారు.

# బేటి పడావో-బేటి బచావో

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటి పడాఒ-బేటి బచావో కార్యక్రమాన్ని మండలంలోని అక్కెనపల్లి సెక్టార్‌లో గల నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లింగనిర్ధారణ, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ ఆడపిల్లల భవిష్యత్తును కాపాడాలని నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజలి, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుప్రసాద్, రమాదేవి, దేవేంద్ర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆవిర్భావ దినోత్సవాలు

డిండి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని గదరాల తండాలో భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఘనత ఒక భారత కమ్యూనిస్టు పార్టీనే నిత్యం ప్రజా సమస్యల పైన పోరాడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పేద ప్రజల కోసం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందన్నారు. దున్నేవాడికి భూమి కావాలని వేల ఎకరాలు పేద ప్రజలకు పంచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని, నిత్యం ప్రజల సమస్యలు పెన్షన్లు రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కల్పించాలని,డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,మండల సహాయకార్యదర్శి బొల్లె శైలేష్, ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,తవక్లాపూర్ గ్రామ శాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, గ్రామశాఖ కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే ప్రజలకు మరింత భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడప గడపకు అందుతున్నాయని తెలిపారు. మన రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం మన పథకాలు బాగున్నాయని కొనియాడుతూ అక్కడ సైతం మన పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు చేరుతున్నారని తెలిపారు.పార్టీలో చేరినవారిలో గంధమల్ల సంజయ్,సందీప్,శ్రీనాథ్,పెరుమాళ్ళ నరేష్, పట్టేటి నరేష్,నగేష్, సైదులు,సింగం మహేష్ గంధమల్ల స్వప్న, భారతమ్మ, వసంత, సంధ్య జానకమ్మ, వినోద పాల్గొన్నారు.



# కెసిఆర్ కృషి వల్లే గ్రామాల రూపు రేఖలు మారాయి

*చింతలపాలెం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి వల్లే గ్రామాల రూపురేఖలు మారాయని దొండపాడు గ్రామసర్పంచ్ అన్నపురెడ్డి పద్మావతి అన్నారు. బుధవారం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి వార్తపత్రికతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటితో గ్రామ ప్రజలు నామీద బాధ్యతతో నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్‌గా ఎన్నుకున్నందు కు నాలుగు సంవత్సరాలు పూర్తయిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి వలన గ్రామాలు ప్రగతిపథంలో పయని స్తున్నాయని, మంచి సంకల్పంతో గ్రామాలను బాగు చేసి వాటి రూపురేఖలను మార్చారని ఆమె తెలిపారు. గతం లో ఏ ప్రభుత్వాలు చేయలేని పనులను ఈ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఎంతోకాలంగా మా గ్రామ ప్రజల ను వేధిస్తున్న వడ్డెరవాగు సమస్య, బైపాస్‌రోడ్డు సమస్య, దొండపాడు నుండి రేవూరు రోడ్డు సమస్యలకు ఈ ప్ర భుత్వం నిధులను కేటాయించి నేను సర్పంచ్‌గా ఉన్న హయాంలో ఈ సమస్యలను పరిష్క రించుటకు సహకరించి న ప్రస్తుతం నియో జకవర్గ శాసన సభ్యులు సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



అంతేగాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలో రైతుబంధు, రైతు బీమా, దళితబంధు, 24 గంటల ఉచిత కరెంటు, కళ్యాణలక్ష్మి, షా దీ ముబారక్, కెసిఆర్ కిట్స్ అందజేస్తూ మహిళలకు రాజకీయాలలో సైతం అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం కేవలం బిఆర్ఎస్ మాత్రమే అన్నారు. అంతేగాకుండా మహిళ అభ్యున్నతే లక్ష్యంగా వారికి స్వయం స హాయక సంఘాల ద్వారా రుణాలు అంద జేయ డంతో పాటు రాజకీయాల్లో కూడా సముచిత స్థానం కల్పించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగింద న్నారు. అంతేగాకుండా మా గ్రామంతో పాటు ప్రతి గ్రామంలో మట్టిరోడ్లు లేకుం డా సిసి రోడ్లను ఏర్పాటు చేసి అభివృద్ధికి పునాది వేశారన్నారు. రాష్ట్రంలో గతంలో జరిగిన పరిపాలనలోఏ మాత్ర ం అభివృద్ధి జరగలేదని, ప్రస్తుతం సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గమనించా లన్నారు. అభివృద్ధికి గతంలో ఎన్న డు లేనివిధంగా మాగ్రామా భివృద్ధి కోసం ప్రభుత్వం నిధులను కేటాయించి సహకరిం చిందన్నారు. సాధ్యమ వుతుందని తెలుపుతూ నాలుగు సంవత్సరాలు తన పదవీకాలం పూర్తయినందున గ్రామాభివృద్ధికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్ర మాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. అనంతరం స్వామివారి గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆం జనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

*మోత్కూరు, ప్రభాతవార్త :*



బిజేపీ మోత్కూరు మూడవ బూత్ మాజీ అధ్యక్షుడు మిర్యాల సతీష్ తండ్రి మిర్యాల అయోధ్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రాంచంద్రయ్య సహకారంతో బుధవారం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఆర్ధిక సహాయాన్ని అందజేశారు.

## దూడపై హైన దాడి

*వలిగొండ ప్రభాతవార్త:*



దూడపై హైన దాడి చేసి చంపివేసిన సంఘటన మంగళవారం రాత్రి మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే .. రైతు రాజయ్య బాయి వద్ద పాడి గేదె దూడపై దాడి చేసి చంపివేసినది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గతంలో కూడా హైనా పశువులు, దూడలపై దాడి చేసి చంపి వేసిన అధికారులు స్పందించక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. ఇకనైనా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

## బడ్జెట్ బీసీలను నిరాశపర్చింది

*పెద్దవూర, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీల ప్రయోజనకారిగా ఎంత మాత్రం లేదని, బీసీలను నిరాశపర్చిందని నాగారు ్జనసాగర్ బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మోర మధుయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపైన పెనుభారం మోపే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని విమర్శించారు. ఫిబ్రవరి 6న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంగా బీసీ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, జనాభా థామాషా ప్రకారం బడ్జెట్ కెటాయించాలని కోరారు. రాష్ట్ర బడె ్జట్ ప్రజల బడ్జెట్‌గా ఉండాలని కోరుకుటున్నట్లు తెలిపారు.

## జాతీయస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*పెద్దవూర, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



నాగార్జుసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం, తుంగతుర్తి గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు జాతీయస్థాయి తెలంగాణ, ఆ ంధ్ర పురుషుల కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్స వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శ్రీశ్రీశ్రీ స్వయంభూ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా గ్రామస్తులు, యువకులు నిర్వహించిన కబడ్డీ పోటీలకు విచ్చేసిన సందర్భంగా బాణాసంచాలను కాలుస్తూ పూలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనాంతరం జాతీయస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సరదాగా కాసేపు క్రీడాకారులతో కబడ్డీ ఆడి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ ఎంపిపి భగవాన్‌నాయక్, పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు వెనిగడ్ల పిఏసిఎస్ చైర్మన్ కెవిం రామారావు, రాష్ట్ర యువనాయకులు మన్నెం రజింత్‌యాదవ్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గార్లపాటి శేఖర్, గుర్రంపోడు సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రావుల పాటి బాస్కర్, మోసంగి సర్పంచ్ కృష్ణప్రసాద్, మాజీ సర్పంచ్ గార్లపాటి యాదమ్మశేఖర్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు నాగెండ్ల కృష్ణరెడ్డి, రమావత్ రవికుమార్‌నాయక్, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, షరీప్, నిర్వాహకులు పల్లెబోయిన సత్యనారాయణయాదవ్, గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి లక్ష్మినృసింహుని దర్శించుకున్న జడ్‌పి చైర్‌పర్సన్

*మఠంపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిని బుధవారం



సూర్యపేట జిల్లా జడ్‌పి చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గం వారు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అర్చకులు ఆశీర్వచనాలుఅందజేసి శ్వేత వస్త్రాలతోఘనంగా సత్కరించారు. ఎంపిపి ముడావత్ పార్వతి కొండా నాయక్, జడ్‌పిటిసి బోణోతు జగన్‌నాయక్, ఎంపిడివో జానకి రాములు, స్థానిక సర్పంచ్ దాసరి విజయలక్ష్మి వెంకటరమణ వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోదాడ జడ్‌పిటిసి శేషకుమారి, నడిగూడెం జడ్‌పిటిసి కవిత, స్థానిక నాయకులు పా ల్గొనా న్నరు.

## అంధత్వం నిర్మూలనకే కంటి వెలుగు

*మఠంపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



ఎందరో పేద ప్రజలు కంటి లోపాలను డాక్టర్ల వద్ద పరీక్షించుకునే స్థోమత లేక అనేక ఇబ్బందులు పడుతున్న వారిని చూసి చలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి అంధత్వాన్ని నిర్మూలించేందుకు కంటి వెలుగు అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎంపిపి ముడావత్ పార్వతి, జడ్‌పిటిసి జగన్‌నాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్‌లో రెండవ విడత నిర్వహిస్తున్న కంటి వెలుగు కేం ద్రాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్లు కంటి వైద్య పరీక్ష చేసిన అనంతరంవారికి కావలసిన మందులు, కళ్లద్దాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జానకిరాములు, కంటి వెలుగు స్పెషల్ డాక్టర్ నాగేందర్, డాక్టర్ సుధాకర్‌నాయక్, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## కస్టమర్ల అభివృద్ధే మా ధ్యేయం

*పెద్దవూర, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగార్జునసాగర్ డ్యాం పర్యాటకులకు కనువిందు చేస్తుంది. హైద్రాబాద్ నాగారు ్జనసాగర్ జాతీయ రహదారిపై పెద్దవూర మండలంలోని తుంగతుర్తి గ్రామపంచాయతీ రైతువేదిక పక్కన ఉన్న నాగార్జునసాగర్ వెంచర్‌ను చైర్మన్ లింగ శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ పెద్దవూర మండల యూత్ నాయకులు మెండె సైదులుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమీపంలో రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో నాగార్జున నగర్ న్యూవెంచర్ ప్రారంభించినట్లు ఆవెంచర్ చైర మ్రన్ శ్రీకాంత్ తెలిపారు. అన్ని హంగులతో ఈ వెంచర్‌లో అన్ని సౌకర్యాలు కస్టమర్లకు కల్పించేలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పెద్దవూర మండల కేంద్రానికి కిలోమీటర్ల దూరంలో 15ఏండ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచు ్చకుని కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

### -భారీగా తరలివచ్చిన భక్తులు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



మాఘశుక్ల ఏకాదశిని పురస్కరించుకొని భీష్మ పితామహుడిని స్మరించుకుంటూ నిర్వహించుకునే భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర విరాట్ పారాయణ మహా ఘటాన్ని శ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో బుధవారం పట్టణంలోని తీర్థ గోష్టి నిర్వహించారు. భీష్మఏకాదశి నిర్వాహణ కమిటి, వికాసతరంగిణిల సంయుక్త అధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని కన్వీనర్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో చేపట్టిన కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ భక్తకోటి జనం సుబిక్షంగా ఉండాలని కోరుకుంటూ నిర్వాహకులు రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, పట్టణ రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మిల్లర్స్ జిల్లా కార్యదర్శి డాక్టర్ బండారు కుశలయ్యల పర్యవేక్షణలో చేపట్టిన ఈ మహాకార్యక్రమం విజయవంతం కావాలని కోరారు. అనంతరం శ్రీదండి చిన్నజీయర్ స్వామి వారు మాట్లాడుతూ భగవత్ వందకులు శ్రీరామానుజపదంలో ప్రతి ఒక్కరు పయనించాలని, అయన మార్గదర్శకత్వంలో నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. ప్రజలంతా సమదృష్టితో ఏకోణ్ముఖులు కావాలని, కులం, మతం వర్గ, వర్ణ రూపాల్లో ప్రజల మధ్య విబేధాలు ఉండకూడదని చెప్పారు. సమతా భావనే రామానుజులవారి లక్ష్యమన్నారు. అయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని కోరారు. అనంతరం స్థానిక ఎన్‌ఎస్‌పి క్రీడా మైదానంలో పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల చేత చిన్నజీయర్‌స్వామి, అహోబిల జీయర్, దేవనాధ జీయర్ స్వాములు సామూహిక విరాట్ శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరం అశేషంగా తరలివచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహణ కమిటి సభ్యులు చిల్లంచర్ల విజయ్‌కుమార్, తిరునగరు నాగలక్ష్మిభార్గవ్‌తో పాటు మిల్లర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి (బాబి), గుడిపాటి శ్రీనివాస్, పయిడిమర్రి సురేష్, రంగా లింగయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి

### - నూతన డిఎస్‌పిగా వెంకటగిరి

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన డిఎస్‌పిల బదిలీల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణానికి బదిలీపై డిఎస్‌పిగా వచ్చిన కె.వెంకటగిరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడ పోలీస్‌సబ్ డివిజన్ పరిధిలో అందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వైట్‌కాలర్ నేరాలు, మాధకద్రవ్యాల నియంత్రణ తదితర అసాంఘీక కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



ఫ్రెండ్లీ పోలీస్‌లో భాగంగా వాస్తవాలు చెప్పి న్యాయం పొందాలని, అందుకు తామశాఖ పూర్తిగా సహకరిస్తుందన్నారు. ప్రజల రక్షణ పోలీసుల విధి అని, చట్టం పరిధిలో తాను పనిచేస్తానన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 1995లో సిటీ పోలీస్ విభాగంలో ఎస్‌ఐగా విధుల్లో చేరి 2009లో సిఐగా పధోన్నతి పొందారు. పదేళ్లుగా ఇంటలిజెన్స్ విభాగంలో పనిచేస్తూ 2019లో డిఎస్‌పిగా ప్రమోషన్ పొదినట్లు తెలిపారు. సాధారణ బదిలీల్లో భాగంగా మిర్యాలగూడ డిఎస్‌పిగా చేరినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ డిఎస్‌పిగా పనిచేసిన యార్లగడ్డ వెంకటేశ్వర్‌రావు బదిలీపై ఖమ్మం ఇంటెలిజెన్స్ విభాగం వెళ్లగా అయన స్థానంలో వెంకటగిరి పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటగిరికి సబ్ డివిజన్ పరిధిలోని పలువురు సిఐలు సత్యనారాయణ, రాఘవేంద్ర, ఎస్‌ఐలు దోరేపల్లి నరిసింహులుగౌడ్, శోభన్‌బాబు, పరమేష్, సిబ్బంది బొకెలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల ముంగిట్లోకి ప్రభుత్వ వైద్యం

*త్రిపురారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



పేదలకు నాణ్యమైన, మెరుగైన ఉచిత ప్రభుత్వ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి కెసిఅర్ నాయకత్వంలోని బిఅర్‌ఎస్ ప్రభుత్వం వైద్య అరోగ్యశాఖలో చేపట్టిన వినూత్న మార్పులతో ప్రభుత్వ వైద్యం పేదలముంగిట్లోకి వచ్చిందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. మండలంలోని సత్యంపాడ్‌తండాలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ లావూడి సేవానాయక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అసుపత్రుల్లో రోగుల సంఖ్య పెరిగిందని, అందుకు ప్రభుత్వరంగంలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలు, బోధనాసుపత్రులు కారణమన్నారు. అందులో భాగంగానే కెసిఅర్ కిట్స్‌తో పాటు అరోగ్యశ్రీలో అనేక వ్యాధులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు అందత్వరహిత తెలంగాణే ధ్యేయంగా ప్రభుత్వం కంటి వెలుగు 2ను చేపట్టి ప్రతి పల్లెల్లో కంటి పరీక్షలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ధనావత్ భారతి, మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్, ప్రోగ్రాం టీమ్‌లీడర్ డాక్టర్ సంజీవ్, సిహెచ్ తావునాయక్, ఉపసర్పంచ్ రంజిత్‌నాయక్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, సీతారాంనాయక్, చందునాయక్, సిబ్బంది శ్రీవన, జ్యోతి, అశావర్కర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

**ధన్‌సింగ్‌కు పరామర్శ:**

ఎఐబిఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ సింగ్‌నాయక్ అనారోగ్య కారణంతో బాధపడుతుండడంతో అయనను బుధవారం ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ పరామర్శించారు. అయన వెంట సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షానాయక్, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, సర్పంచులు సుశీల్‌నాయక్, హన్మంత్‌నాయక్, యూత్ అధ్యక్షులు రవినాయక్‌లున్నారు.

# అంగన్‌వాడీల్లో మెరుగైన సేవలందించాలి: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



సమగ్ర శిశు అభివృద్ది పథకంలో భాగంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో లబిద్దారులకు మెరుగైన సేవలందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు ఎంపికైన వారికి సిడిపిఓ మమతతో కలిసి నియాకపత్రాలను అందజేశారు. మండల పరిధిలోని కొత్తకాలనీ-మినీఅంగన్‌వాడీ టీచర్‌గా శంకరమ్మ, అలగడప-3 హెల్పర్‌గా ప్రద్యూమ్న, హట్యాతండా- హెల్పర్‌గా సంతోష, ఉట్లపల్లి-2 హెల్పర్‌గా శోభారాణి, మున్సిపాలిటీ పరిధిలో 26వ వార్డులోని శాంతినగర్-2-1లో హెల్పర్‌గా రేష్మాబేగం, 40వ వార్డు శాంతినగర్-3 హెల్పర్‌గా యు.పావని, తాళ్లగడ్డ-1లో హెల్పర్‌గా ఎండి షాబనాలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లుగా పద్మ, రేవతి, మాధవి, రాధిక, లీలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యానందిస్తున్నారని, ఈ అవకాశాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని షాబునగర్ ప్రాథమిక పాఠశాలలో రూ.23,57లక్షల రూపాయలతో చేపట్టిన మన బస్తీ మనబడిని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అదనపు జిల్లా కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసేందుకు మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. వేల కోట్ల నిధులతో అన్ని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ ఇంగ్లీష్‌మీడియం విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ మన బస్తీ మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలను అధునీకరించడం జరిగిందని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ బి.చెన్నయ్య, డిఈ వెంకటేశ్వర్‌రావు, తహాశీల్దార్ అనిల్‌కుమార్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, కమిషనర్ రవీందర్‌సాగర్, ఎంఇఓ బాలాజీనాయక్, ఎఇ అదినారాయణ, టిఅర్‌ఎస్ జిల్లా నాయకులు నూకల హన్మంతరెడ్డితో పాటు పునాటి లక్ష్మినారాయకణ, బాసాని గిరి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# అటస్థలం అక్రమణపై ఫిర్యాదు


*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



మండలంలోని ఐలాపురం గ్రామంలో తెలంగాణ క్రీడాప్రాంగణానికి ఎంపిక చేసి చదును చేసిన ప్రభుత్వ స్థలాన్ని సర్పంచ్ బి.కాంతమ్మ, అమె కుటుంబ సభ్యులు అక్రమించుకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం ఉపసర్పంచ్ బి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, హనుమాన్‌నాయక్‌ల అధ్వర్యంలో గ్రామస్తులు మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయంలో, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెం: 15లో క్రీడాప్రాంగణానికి అవసరమైన అటస్థలాన్ని రెవిన్యూ అధికారులతో పాటు మండల పరిషత్ అధికారులు పరిశీలించి అమోదించిన తర్వాత అ స్థలాన్ని చదును చేసి పెన్సింగ్ ఏర్పాటు చేసినప్పటికీ ఈ స్థలం తమదేనంటూ సర్పంచ్ భర్త సైదానాయక్ సహకారంతో అక్రమించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనునాయక్, ఎంపిటిసి ధర్మానాయక్, హట్యా, సూర్య, శ్రీనివాస్, బీబినాయక్, లింగానాయక్‌లున్నారు.

# సామిల్ ప్రారంభం

*త్రిపురారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీపావని సామిల్‌ను ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గృహనిర్మాణాలకు అవసరమైన నాణ్యమైన కలపను ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్‌ఎస్ జిల్లా నాయకులు మార్తి భరత్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, నగిరి శ్రీను, అయోధ్య, రమేష్, నిర్వాహకులు మట్టయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

త్రిపురారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండలకేంద్రంలో మృతి చెందిన బైరమోని దుర్గమ్మ కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదికరెడ్డి బుధవారం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న బంధువులకు ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా భోజన వసతి కల్పించారు. అమె వెంట మండల ఓబిసి మోర్చ అధ్యక్షులు మహేష్, నాయకులు నాగరాజు, అనిల్, అంజనేయులు, సాయికుమార్, సైదులున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

త్రిపురారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



రైతులు అందుబాటులో ఉన్న అధునీక సాంకేతికతతో పాటు యాంత్రికరణను వినియోగించుకొని భూసారాన్ని పెంచుకొని సేంద్రియ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేసి అదనపు అదాయాన్ని పొందవచ్చునని కంపసాగర్ కృషి విజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. స్థానిక కెవికెలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దుశ్చర్ల సత్యనారాయణ, టి.భరత్, సురేష్‌గుప్త,హిమబిందు, పల్లవి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారుల సలహాలు పాటించాలి: కళ్యాణ్‌చక్రవర్తి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలోని 9 వ్యవసాయ క్లస్టర్‌లో యాసంగిలో సాగు చేస్తున్న వరి పంటలకు సోకే తెగుళ్ల నివారణకు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణి బి.కళ్యాణ్‌చక్రవర్తి అన్నారు. బుధవారం మండలంలోని తడకమళ్ల రెవిన్యూ పరిధిలోని గ్రామాల్లో వరిపైర్లను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలోని 41,264 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని, అవి ప్రస్తుతం పిలకదశలో ఉన్నాయని, చలికారణంగా పైరుకు సరైన పోషకాలు అందక పొలాలు ఎర్రగా మారుతున్నాయన్నారు. దాంతో పాటు అగ్గితెగుళ్లు సోకుతుందని, సన్నరకం వరి పైర్లకు సరైన మోతాదులో నీరు ఉంచడంతో పాటు నీటి యాజమాన్య పద్ధతులు పాటించి తెగుళ్లబారిన పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ రమేష్, అర్ఎస్ఎస్ సభ్యులు మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి: బుచ్చిరెడ్డి

త్రిపురారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీలు పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణాల్లో భాగంగా చేపట్టిన గ్రామ కమిటీలు, అనుబంధ సంఘాల్లో అన్ని వర్గాలకు సముచితమైన ప్రాధాన్యతినిస్తున్నామన్నారు. బుధవారం పలు తండాలో ఏర్పాటు చేసిన పార్టీ కమిటి సమావేశంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా ధనావత్ లాలా, బూత్‌కమిటి అధ్యక్షులు శంకర్, రమావత్ సురేష్, హరిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, ఎస్‌సిసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి సైదులు, వెంకట్రాంనాయక్, నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి, సైదానాయక్, బొల్లం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ మానసపుత్రిక మన ఊరు - మన బడి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



సర్కారు బడులలో సకల వసతులు కల్పించి తెలంగాణ విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలనే సంకల్పంతో అమలు చేస్తున్న మన ఊరు మనబడి కార్యక్రమం ముఖ్యమంత్రి మానస పుత్రిక అని మిర్యాలగూ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మాడ్గులపల్లి మండలంలోన తోపుచర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు మనబడి కార్యక్రమంలో రూ.10లక్షల50వేల వ్యయంతో అభివృద్ధి చేసిన మోడల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశల వారీగా 12 రకాల మౌలిక వసతులు కల్పించేందుకు రూ.7289.54కోట్లతో భవనాల మరమ్మత్తులు రంగులు, కిచెన్‌షెడ్లు, అదనపు తరగతి గదులు, కాంపౌండ్‌వాల్, టాయిలెట్లు, మొదలగు నిర్మాణాల తో పాటు మంచి లైటింగ్, సరిపడా ఫర్నీచర్, గ్రీన్ చాక్‌బోర్డులు, పచ్చని పరిసరాలు, పరిశుభ్రమైన తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల మోజులో పడకుండా అన్ని రకాల సదుపాయాలు కల్గిన ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య, ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు, జిల్లా , మండల ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసిన్ ఆలీ, షేక్ మౌలాలి, ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, సర్పంచ్ మంగ యాదయ్య, సల్కునూర్ వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ గడ్డం స్వర్ధర్‌రెడ్డి, జెర్రిపోతుల రాములుగౌడ్, ఎంపిడిఓ దండ జింతేందర్‌రెడ్డి, నాయబ్ తహాశీల్దార్ శివశంకర్, మండల విద్యాధికారి బాలాజీనాయక్, విద్యాకమిటీ చైర్మన్ వల్లపుదాసు రవి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి,పోనుగోటి చొక్కారావు, పేరాల కృపాకర్‌రావు, ఎరెడ్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



తెలంగాణ పల్లెల అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీహామీ పథకం కింద రూ.15లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్డు పనులకు బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా పెన్షన్లు, దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, యాదవులు రెండో విడత గొర్రెల పంపిణీ తదితర సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. తోపుచర్ల గ్రామపంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వర్‌రావు, ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు, జిల్లా మండల కోఆప్షన్ సభ్యులు ఎండి మోసిన్‌ఆలీ, షేక్ మౌలాలి, సర్పంచ్‌లు మంగ యాదయ్య, ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రాజూరి నరేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, నిమ్మల నవీన్‌రెడ్డి, ఎరెడ్ల అంజిరెడ్డి, వార్డు సభ్యులు షేక్ ఖాసీం, షేక్ రహిమత్‌బి, వల్లపుదాసు జానమ్మధనయ్య, వల్లెపు నాగమణివీరన్నతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉత్తర్వులను అతిక్రమించిన మహిళకు జైలు

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

అక్రమంగా నాటు సారా విక్రయించిన విక్రయదారు బైండోవర్ ఉత్తర్వులను అతిక్రమించినందుకు గాను నల్లగొండ జిల్లా జైలుకు తరలించినట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా తెలిపారు. బుధవారం అయన మాట్లాడుతూ మిర్యాలగూడ ఎక్సైజ్‌శాఖ పరిధిలో గత ఏడాది జూన్‌లో నిర్వహించిన దాడుల్లో దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన పాలడుగు గీత సారా విక్రయిస్తుండడంతో అమెను అప్పట్లో స్థానిక తహాశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఎక్సైజ్ దాడుల్లో నిందితురాలు మళ్లీ సారా విక్రయిస్తుండడంతో అమెను బైండోవర్ ప్రకారంగా నిర్దేశించిన లక్షరూపాయల జరిమానా చెల్లించాలని నోటీసులు జారీ చేయగా బైండోవర్ పైకాన్ని చెల్లించని కారణంగా తమ ఉన్నతాధికారుల, తహాశీల్దార్ అదేశాల మేరకు నిందితురాలును నల్లగొండ జైలుకు తరలించినట్లు అయన తెలిపారు. అయన వెంట ఎస్ఐ లావణ్య, సిబ్బంది వాణి, సతీష్,

## సర్కార్ బడులకు సకల వసతులు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ

### -నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలోని మన ఊరు మనబడి కార్యక్రమంలో రూ.10లక్షల నిధులతో అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్కారు బడులను సరికొత్త రూపులో తీర్చిదిద్దాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులతో పాటు విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే మన ఊరు మన బడి కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మోసిన్ ఆలీ, ఎంపిపి పోకల శ్రీవిద్యరాజు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ ఖాసీం, దిలిప్, ఎంపిటిసి మసిముక్కు రజితనరేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పగిళ్ల సైదులు, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కో-ఆర్డినేటర్‌గా గుడిగంటి సుభాష్‌గౌడ్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్‌గా భూదాన్ పోచంపల్లికి చెందిన గుణిగంటి సుభాస్‌గౌడ్ నియమితులయ్యారు. బుధవారం ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు గోదా రాహుల్ గౌడ్ చేతుల మీదుగా సుభాష్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సుభాషన గౌడ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్‌కు మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్‌కు మండల రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# చీదెళ్ల మాదారంరోడ్డు నిర్మాణం చేపట్టాలి



**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయితీ చీదెళ్ల నుండి మందారం వరకు తారు రోడ్డు నిర్మించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం చీదెళ్ల గ్రామంలో పార్టీ సభ్యత్వాల పునరుద్దరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయితీ అయిన చీదేళ్లను మునగాల మండలం మాదారం నుండి తారు రోడ్డు వేసి చుట్టుపక్కల ప్రజల రహదారి ఇబ్బందిని తీర్చాలని అన్నారు.గత కొన్ని సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు డ్యామేజ్ అయిన కానీనేటికి రోడ్డు వేయకపోవడం విచారకమని అన్నారురర. చీదెళ్ల గ్రామానికి మండల పరిధిలోనిన దర్మాపురం, రంగయ్యగూడెం, భక్తాల పురం, ఇతర గ్రామాల నుంచి బ్యాంకు పని మీద ప్రజలు, అధికారులు అందరూ కూడా ఇదే రోడ్డుగా వస్తునరని, ఈరోడ్డు మీద రావాలంటే ఏడూ కిలోమీటర్లకు దాదాపు 45 నిమిషాలు టైం పడుతుందని వారు ఆరోపించారు. ఇదే రోడ్డును వేయాలని 2022 సెప్టెంబర్ 23వ తేదీ నాడు జిల్లా కలెక్టర్‌కు పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా పార్టీ జిల్లా ప్రతినిధి బృందం జనవరి 17వ తేదీ నాడు గౌరవనీయులు మంత్రి వర్యులు శ్రీ గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఈ రోడ్డు వేయాలని తెలియపరచడం జరిగింది. కానీ నేటి వరకు ఆర్అండ్‌బి అధికారులు స్పందించక పోవడం విచారకరం అన్నారు. ఈ నెల ఐదు నుండి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర జరుగు తున్నందున వేల మంది ప్రజలు ఈ రోడ్డు మీద రాకపోకలు కొనసాగిస్తారని రోడ్డు బాగ లేనందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు వేయాలని లేనియెడల పార్టీ అద్యర్యంలో ప్రజలను సమీకరించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, శాఖ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, గుర్రం గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పుష్పలత జ్ఞాపకార్థం విద్యార్థులకు బహుమతులు అందజేత

**అర్వపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**



జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా దిశ గ్రామీణభివృద్ధి సేవ సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్తిని, విద్యార్థులకు కీర్తి శేశులు గోళ్లబోయిన పుష్పలత జ్ఞాపకార్థం డాక్టర్ గోళ్లబోయిన అంబేద్కర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేయుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాటిక సుధాకర్, విశ్రాంతిఉపాధ్యాయులు గోల్లబోయిన అక్కులు, రేఖల బెంజిమెన్, పగిడి మర్రి శ్రీరాములు, రెంటాల కరుణకుమార్, ఉపాధ్యాయులు పగిళ్ల సైదులు, వెంకటేశ్వర్లు, మధు సుదన్‌రావు, మంజుల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వాలని సబ్ స్టేషన్ ముందు ధర్నా

**ఆత్మకూర్‌ఎస్, పిబ్రవరి 1, ప్రభాతవార్త:**

వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆత్మకూర్‌ఎస్ సబ్ స్టేషన్ ముందు బుదవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు మాట్లాడుతూ ఏసీడీ పేరుతో ప్రభుత్వం పరోక్షంగా విద్యుత్ సంస్థలను అడ్డం పెట్టుకొని అదనపు విద్యుత్ చార్జీలను వసూలు చేస్తున్నారని దీని మూలంగా పేద మధ్యతరగతి ప్రజలపై రైతాంగంపై అదనపు విద్యుత్ చార్జీలు పడతాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఏసీడీ విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని అప్రకటిత విద్యుత్ విధానాన్ని విరమించుకోవాలని లేనియెడల సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని గత ప్రభుత్వాలకు పట్టిన విధానం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డెమోక్రసీ డివిజన్ నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. అరుణోదయ జిల్లా నాయకుల డేగల వెంకటకృష్ణ, ఎర్ర ఉమేష్, పగడాల సుధాకర్‌రెడ్డి, నల్గొండ నాగయ్య, దామర శ్రీను, భయ్యా రామచంద్రు, వెంకన్న, లింగయ్య, రమేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లసింగారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా లింగయ్య

**నూతనకల్, పిబ్రవరి 1, ప్రభాతవార్త**



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో మాజీ మంత్రి వర్యులు, టీపీసీసీ ఉపాధ్యాక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అధ్యక్షులుగా పల్స లింగయ్య, ఉపాధ్యక్షులుగా జటంగి బుచ్చిబాబు, రాజలింగం, ప్రధాన కార్యదర్శి గా మరికంటి అయోధ్య, కోశాదికారిగా ముశం వీరస్వామి, సహాయ కార్యదర్శిలుగా జటంగి వెంకన్న, ఎల్లంల వెంకన్న, వల్లమల్ల ఇర్మియ, వల్లమల్ల రాజులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ముర్రు ప్రసాదరావు, తండు సత్యనారాయణ, ఆశిరెడ్డి, ఎంపీటీసీ తండు రేణుక శ్రీనివాస్, విద్యాసాగర్, జటంగి గణేస్, జటాంగి వెంకన్న, జటంగి సోమయ్య, నరేష్, లింగమల్లు, ఉప్పల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలి

**అర్వపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**



ఫిబ్రవరి 11న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే బహుజన పోలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలని బహుజన పొలిటికల్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ నారబోయిన వెంకట యాదవ్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, ఎం సీపీఐయూ తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ ఈదురు వీర పాపయ్యలు కోరారు. మండల కేంద్రంలో బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగారం, సదానందం, మల్లయ్య, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులపహాడ్ ఉచిత పశువైద్య శిబిరం

**పెన్‌పహాడ్, పిబ్రవరి 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 48 పశువులకు గర్భ కోశ వ్యాదులకు, 20ఆడ దూడలకి బ్రుసెల్లా టీకాలు, 24 దూడలకు నట్టల నివారణ మందును అందించారు. అనంతరం పశువైధ్యాదికారి డా. కిరణ్‌కుమార్ ఈ శిబిరాన్ని ప్రారంభించి ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి పశువైద్యాదికారి డా. జయసుధ, పాలకీడు పశువైద్యాదికారి డా. శ్రీకాంత్ పాల్గొని పశువులకు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో వీఎల్లీఓ శ్రీనివాస్‌రెడ్డి, గోపాలమిత్రులు వెంకన్న, జుబేర్, సంతు, గ్రామ పెద్దలు రాయిలి శ్రీనివాస్, అప్పిరెడ్డి, కొండ జానకిరాములు, నంద్యాల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మార్చడమే ధ్యేయం

**తుంగతుర్తి, పిబ్రవరి 1, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడమే కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని బారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాద్యులుగౌడ్ చర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి చేయడంతో పాటు ప్రత్యేకించి నిర్మాణ రంగంను నమ్ముకొని జీవిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ బీమా పథకాలపై అవగాహన కల్పించటమే కాకుండా వాటిని అర్హులైన ప్రతిఒక్కరికి అదేవిధంగా దిశా నిర్దేశం చేస్తూ ఎల్లవేళ్లలావారికి సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు కొంతమంది భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేసి సంక్షేమానికి మార్గాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు. మండల కేంద్రానికి చెందిన మరో వందమందికి అతిత్వరలో లేబర్ ఇన్సూరెన్సు కార్డ్స్ ఎమ్మెల్యే పంపినీ చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌కేవీ భవన నిర్మాణ యూనియన్ అద్యక్షులు బి. శ్రీను, ప్రధాన కార్యదర్శి కె. వెంకన్న, ఇరు నాయక్, మల్లెపాకరాములు, గడ్డం శ్రీరాములు, పి. రాజేష్, వీరన్న, రామచంద్రు కార్మికులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

తెలంగాణ ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియెట్‌లో 2022-23 విద్యా సంవత్సరంలో చేరిన అభ్యాసకులు, గతంలో ఫెయిల్ అయిన వారు పరీక్ష ఫీజును ఈ నెల 10లోపు చెల్లించాలని ప్రధానోపాధ్యాయుడు, కోఆర్డినేటర్ మైనం శోభన్‌బాబు తెలిపారు. పదవ తరగతిలో సబ్జెక్టుకు రూ. 100, ఇంటర్‌లో సబ్జెక్టుకు రూ. 150 మీ సేవా కేంద్రంలో చెల్లించి రశీదును పాఠశాలలో అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని అభ్యాసకులు వినియోగించుకోవాలన్నారు.

## బైక్ షోరూం ప్రారంభించిన ఎంపీపీ మన్నె రేణుక

**అర్వపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**



అర్వపల్లిలో ఏడీఎంఎస్‌ఈ బైక్స్ షోరూంను ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంఎస్ ఆల్ ఇండియా కోర్ కమిటీ మెంబర్ గార్లపాటి వీరారెడ్డి, షోరూం ఓనర్ గోల్ల వెంకన్న జ్యోతి, కుంట్ల గోపి, ఎల్ఎన్ రాజు, కుదురుపాక ఉదయ్, నున్న అంజయ్య, గిలకత్తుల వీరయ్య, దుబ్బాక ఎల్లంరాజు, మాదం వీరారెడ్డి, కదం శ్రీను, పులిచెర్ల నరహరి, నోముల పుల్లయ్య, గీస వీరయ్య, బానోత్ నాగులు, గోల్ల ఉప్పలయ్య, జక్కి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మోతె, పిబ్రవరి 1, ప్రభాతవార్త:**

మత్స్యకారుల సంక్షేమమే ప్రబుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మత్స్య కారుల సంక్షేమానికి టు వీలర్, పోర్ వీలర్ వాహనాలను సబ్సిడీ రూపంలో అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర యువజన అద్యక్షులు గుండ్లపల్లి శ్రీను, పాఠశాల కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు, టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులుయాదవ్, మాజీ సర్పంచ్ ఇండ్ల వెంకన్న, ఇండ కృష్ణ, నకిరేకంటి మల్లయ్య, జిల్లపల్లి ముత్తయ్య, కారింగుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కాంగ్రెస్ గ్రామశాఖల నియామకం

**చింతపల్లి,1ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**
చింతపల్లి మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ గ్రామశాఖల నియామకం ముమ్మరంగా కొనసాగుతోంది. మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని నసర్లపల్లి, హోమంతాలపల్లి, జర్పుల తండా గ్రామాలలో కాంగ్రెస్ గ్రామశాఖలు ఏర్పాటు చేసి బాధ్యతలను ప్రకటించారు. నసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా దాసరి రాజుయాదవ్, హోమంతాలపల్లి అధ్యక్షుడిగా వంగాల రమేష్, జర్పుల తండా అధ్యక్షుడిగా జర్పుల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ రానున్న రోజుల్లో అంతా కలిసికట్టుగా పనిచేసి దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్



జెండా ఎగురవేయాలన్నారు. రాన్నుది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రానున్నది ప్రజా సంక్షేమ పాలన అని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగురుకుల గోవర్ధన్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపిపి రవినాయక్, మాజీ జెడ్‌పిటిసి హరినాయక్, సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎల్.వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కాసారం శీను, ఉపసర్పంచ్ ఎండి.సలీం, కోఆప్షన్ మెంబర్ ఎండి జహంగీర్, ఎంపిటిసి సదానందం, మాజీ ఎంపిటిసి కొండల్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి, బిసి సెల్ ముడిగ మల్లేష్, బండ్ల నాగయ్య, అంగిరేకుల మధు, మండల కార్యవర్గ సభ్యులు కొలుకులపల్లి వెంకటయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ నల్ల సుదాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరాల ఆకస్మిక తనిఖీ

**.... డిప్యూటి డిఎంహెచ్‌వో కృష్ణకుమారి**

**చింతపల్లి,1ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెండవవిడత కంటివెలుగు శిబిరాలను బుధవారం డిప్యూటి డిఎంహెచ్‌వో కృష్ణకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని, కళ్లను చాలా జాగ్రత్తగా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటివెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రోగులకు అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గడపగడపకు వెళ్లి వైద్య సిబ్బంది కంటివెలుగు శిబిరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వారి వెంట మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి, శివకుమార్, ఆరోగ్యయ్య, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షునిగా జక్కుల సాయి గౌడ్

**ముత్తారం, (ప్రభాతవార్త).**



ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా జక్కుల సాయి గౌడ్‌ను బుధవారం ఎన్నుకున్నారు. ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఈ నియామకాలను చేపట్టారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా జక్కుల సాయి గౌడ్‌తోపాటు ఖమ్మంపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పందుల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చొప్పరి రవితేజ, కిసాన్ సెల్ అధ్యక్షులుగా ఐటికాల రమేష్, జనరల్ సెక్రటరీగా కూరాకుల సంతోష్, డిఎస్ఆర్ ప్రెసిడెంట్‌గా గడ్డం రాజులను ఎన్నుకున్నారు. తమపై ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పదవులను అప్పగించిందని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివకుమార్, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, ఖమ్మంపల్లి ఉప సర్పంచ్ జన్నె శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి, గడ్డం రాజేశం, గడ్డం గట్టయ్య, మాట్ల రవీందర్, అక్కపాక సతీష్, దుండ్ర మధూకర్, వెల్పుల రమేష్, అక్కపాక సమ్మయ్య, అక్కపాక స్వామి, దొమ్మటి రాజేందర్ తదితరులున్నారు.

## 'వార్త' కు స్పందన

**వరిపొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు**

**మంథని రూరల్ - (ప్రభాతవార్త**



'వరిపైరుకు మొగిపురుగు గండం' అనే శీర్షికతో మంథని ప్రాంతంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన సమగ్రంగా వార్త పత్రిక కథనం ప్రచురించటంతో స్పందించిన వ్యవసాయ అధికారులు బుధవారం మండలంలోని పలు గ్రామాల్లోని వరిపైరు పరిశీలించారు. మండలంలోని గుంజపడుగు, పుట్టపాక, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో మొగిపురుగు ప్రభావంతో వరిపైరు ఎండిపోయినవి వ్యవసాయ విస్తరణ అధికారులు శివ, సుధీర్, మధూకర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లార్వా కాండం కింది బాగంలో ఆశించటంతో మొగి చనిపోతుందని దీని నివారణ కోసం కార్బోఫ్యూరాన్ గుళికలు 3జి, 10కిలోలు ఎకరానికి అదేవిధంగా క్లోరంత్రినిలిప్రోల్ 4కేజిలు ఎకరానికి ఫిప్రోనిల్ 4కేజిలు ఎకరానికి లేదా క్లోరో ఫైరిఫాస్ కార్టస్ హైడ్రోక్లోరైడ్ పిచికారి చేయాలని సూచించారు. వరి పెరగుదలకు మడిలోని నీరు తీసి మరల వేయాలని అన్నారు. వరి పెరగటానికి 19-19-19 ఒక కిలో ఎకరానికి ఫార్ములా 6ను 5గ్రాములు లీటరు నీటితో కలిపి పిచికార్ చేయాలని వారు రైతులకు సూచించారు.

## ప్రజలకు అందుబాటులో కంటివెలుగు శిబిరాలను ఏర్పాటు చేయాలి

**..... శివర్ల రమేష్**

**చింతపల్లి,1ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**



చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రం ఎక్స్ రోడ్డుకు, కాలనీలకు దూరంగాఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు ముఖ్యంగా వృధులు ఇబ్బంది పడుతున్నారని భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రజలకు అందుబాటులో కంటివెలుగు శిబిరాలను ఏర్పాటుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. చింతపల్లి గ్రామ పంచాయితీలో 17రోజులపాటు నిర్వహించనున్న కంటివెలుగు శిబిరం ఇప్పటికే9రోజులు పూర్తికాగా ఇంకా 8రోజులు మిగిలిఉందని, ఈ శిబిరం ఎస్సీ కాలనీకి, ఎక్స్ రోడ్డుకు దూరంగా ఉండటంతో వృద్దులు ఇబ్బందులు పడుతున్నారని, ఈవిషయంపై ప్రాథమిక ఆరోగ్య అధికారిని వినతి అందజేస్తామని ఆయన తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి కంటివెలుగు కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలని ఆయన ఈ ప్రకటనలో కోరారు.

## విద్యా రంగాలకు ప్రభుత్వం కృషి

**సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త) :**
తెలంగాణ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని నాస్కాప్ చైర్మన్ కొండురి రవీందర్ అన్నారు. బుధవారం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో పలు అభివృద్ధి పనులను నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ మాట్లాడుతూ అన్ని రంగాలలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యాను అందజేయడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలోని 12 పాఠశాలలో 11లక్షల 50 వేల రుపాయలను వంటశాల, సోలార్ పవర్, నాలుగు డిజిటల్ బోర్డులు వంటి మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడూరి ప్రవీణ్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, దార్నం అరుణ, ఎంఈవో దూస రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ మొదటిరోజు

**మెట్‌పల్లి అర్బన్ - (ప్రభాతవార్త) :**
ఫిబ్రవరి 1 నుంచి భాష పండితుల ఐక్య కార్యచరణ ఆధ్వర్యంలో 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో బుధవారం ప్రారంభమై విజయవంతమైంది. ఈ సందర్భంగా భాష పండితులు మాట్లాడుతూ భాష పండితుల పోస్టులు గత 25సం.ల నుంచి ఎస్‌జిటి వేతనంతో స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహించడం జరుగుతుంది. భాష పండితుల పోస్టులు అప్‌గ్రేడ్, చేయనందుకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించకపోవడం వల్ల 9,10వ తరగతుల భాష పండితుల సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పండితుల జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8తరగతులు మాత్రమే బోధిస్తామని ముఖ్యమంత్రి భాష పండితులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ప్రభుత్వం స్పందించి భాష పండితులకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు అల్లకట్టు సత్యనారాయణ, ఏనుగందుల రాజేంద్ర ప్రసాద్, రంగు శ్రీనివాస్, వెల్పుల స్వామి, దండే రాజేందర్, రంగు శ్రీనివాస్, కట్కం నరేందర్, పద్మావతి, జ్యోతి రజిని, శారద, తదితరులు పాల్గొన్నారు.

## యువజన నాయకుడిని పరామర్శించిన వేముల

**నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త**



అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నార్కట్‌పల్లి మండలం తొండల్‌వాయి గ్రామానికి చెందిన పార్టీ యూత్ నాయకులు బింగి మహేశ్‌ను, రెడ్డిపల్లి రఘులను నకిరేకల్ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు

## జిల్లా పౌర సరఫరాల మేనేజర్‌గా జితేంద్ర ప్రసాద్

**సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త) :**
రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సరఫరాల మేనేజర్‌గా జితేంద్ర ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మర్యాపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

# చాకలి ఐలమ్మ విగ్రహా ప్రతిష్ఠ భూమి పూజ

అడ్డగూడురు ప్రభాతవార్త:



మండల పరిధిలోని లక్ష్మీదేవి కాలువ గ్రామంలో చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం రాష్ట్ర సంఘ అధ్యక్షులు స్వగ్రమంలో వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహా ప్రతిష్టాపన కొరకు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక చైర్మన్ అమనగంటి సైదులు మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ మన రజక కులంలో పుట్టినటువంటి ఒక యోధురాలు ఆమె బాటలో అందరం నడవాలని ఆమె ఆశయాలను ప్రతి ఒక్క కార్యక్రమాన్ని మనం నిర్వహించి ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో, ప్రతి జిల్లాలో తెలంగాణ తల్లి చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ప్రదర్శించుకోవాలని ప్రతి ఊరు ఊరులో చిట్యాల ఐలమ్మ విగ్రహం ప్రతిష్టాభించుకుని మన రజకులకు ఉనికిని అందరికీ తెలిసే విధంగా అన్ని కులాలను మమేకం చేసుకుని మనం ముందుకు సాగాలని ప్రతి ఒక్క విషయంలో అందరూ సాయం సహకారాలు అందించుకుని ప్రతి చోటా విగ్రహాలు ప్రతిష్టించాలని కోరారు. అలాగే చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి మాడరాజు యాక్యయ, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు రామచందర్ రాజు, చాగలమ విజ్ఞాన కేంద్ర ఉద్యోగ సంఘాల నాయకుడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేరెళ్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ.. లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో చాకల ఐలమ్మ విజ్ఞాన కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు అక్కనపల్లి నర్సయ్య ఆధ్వర్యంలో, ఆగ్రామ రజక సోదరుల ఆధ్వర్యలో విగ్రమాన్ని ప్రతిష్టించేందుకు భూమి పూజ నిర్వహించి నందుకు వారిని కొనియాడారు. ప్రతి ఊరులో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో అలాగే రాష్ట్రంలో కూడా వీరనారి విగ్రహాన్ని ప్రతిష్టించి ఆమె పోరాటపర్తిలోను రాబోయే తరాలకు వివరించే విధంగా అన్ని రకాలుగా అందరికీ తెలిసే విధంగా విద్యార్థులకు పాఠ్యాంశాలు జీవిత చరిత్రను కచ్చితంగా ప్రభుత్వం గుర్తించి ఈ విషయాన్ని అనగా చాకలి ఐలమ్మ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల, నరసయ్య, ఉపాధ్యాయులు చెరుకు శ్రీశైలం, పున్నాల సత్తయ్య, చెరుకు సంహాద్రి, సిద్దుల నిరంజన్, గ్రామ సర్పంచ్ నారగోన అంజయ్యగౌడ్, ఎంపిటిసి చిగుళ్ల ఉపేంద్ర, అడ్డగూడురు మండల సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గంగరాజు, చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్ర రాష్ట్ర కార్యదర్శి పరిగల కనకయ్య, చనగారపు రాజు, పున్నాల వెంకన్న, మడేల్ అయ్యా రజక సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:





బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మార్కండేశ్వర స్వామి దేవాలయం 46వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకన్నాయి. పట్టనంలో వివిధ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు డాన్సులు అందరిని ఆకట్టుకన్నాయి. అనంతరం డ్యాన్స్ సాంస్కృతి కార్యక్రమలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవాలు చేశారు.

## పంట రక్షణ కోసం పెట్టిన పేలుడు మందు తిని ఆవుకి తీవ్ర గాయాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజపేట మండలం బొందుగుల గ్రామ సమీపంలో ఓ రైతు తన పంటను అడవిపందులు నుండి రక్షించుకునేందుకు తినే పదార్థంలో పేలుడు మందును కలిపి పెట్టగా అది తిన్న ఆవు నోరు పేలిపోయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.

## యాదాద్రిలో లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి క్షేత్రం ప్రధానాలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం శ్రీ స్వామి వారికి లక్ష పుష్పార్చన గావించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చక స్వాములు నల్లంతిగలన లక్ష్మీనరసింహాచార్యులు మంత్రోచ్చారణలు చేస్తూ అర్చనలు గావించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబు, సూపరిండెంట్ సురేందర్‌రెడ్డి, ఆలయ అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

## పాతగుట్టలో సాంప్రదాయంగా ధ్వజారోహణము, భేరీ పూజ, దేవత ఆహ్వాన కార్యక్రమాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:





యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రం పాతగుట్టలో బుధవారం బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఉదయం కార్యక్రమాలు సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో గీత పర్యవేక్షణలో గజ్వేల్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. నిత్య ఆరాధనలు, మూలమంత్ర, మూర్తి మంత్ర, అనుష్టానములు జరిగాయి, అంనతరం ధ్వజారోహణ కార్యక్రమం పాంచరాత్రాగమన సాంప్రదాయాలు సారంగా ఆలయ ప్రధాన అర్చకులు, యాజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయనీకులు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహమూర్తి, ఆర్‌జెసి రామకృష్ణారావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. రాత్రి బేరి పూజ దేవత ఆహ్వానం కార్యక్రమాలు రాగ, తాళ, వాయిద్యములతో వేదమంత్ర ఉచ్చారణలతో బ్రహ్మాది దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

## రఘునాధపురం మండలం కోసం కొనసాగుతన్న దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని నూతన మండల ఏర్పాటు కోరుతూ బుధవారం 176వ రోజు చుట్టు ఉన్న గ్రామ ప్రజాల సమక్షంలో కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలో చల్లురు గ్రామమాజీ ఎంపీటీసీ బైకం సిద్ధుఉల, మాజీ ఎంపీటీసీ బల్ల కౌసల్య, చల్లురిచిన్న పోచయ్య, కలకుట్ల కొమురయ్య, గుర్రం సిద్ధి రాములు, నెరల్ల భద్రయ్య, మదురివెంకటేశం, మరమైనసోమయ్య, ఎలగందుల శ్రీనివాస్, బల్లవేంకటేశం, ఎస్‌కే.హుసేన్, లెల్లపాటి ర్సి రెడ్డి, కుందనపల్లి రాజు, వడ్ల కొండ మధు, కటకం శ్రీనివాస్, కలకుంట్ల రమేష్, బొమ్మ నరేష్, తటి ప్రభాకర్, కటకం నాగేష్, కటకం గణేష్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం, మడలం ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## బొందులలో విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బొందుగల గ్రామంలో బుధవారం లైఫ్‌కేర్ ల్యాబ్ ప్రారంభించి విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైఫ్‌కేర్ ల్యాబ్ ఉద్దేశాలను తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పంట పొలాలను పరిశీలించిన ఏరువాక శాస్త్రవేత్త బృందం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో రాజాపేట, నర్సాపూర్, బొందుగుల గ్రామాలలో ఏరువాక శాస్త్రవేత్త మధు శేఖర్ బృందం బుధవారం వరి పొలాలను పరిశీలించి కాండం తొలుచు పురుగు, సూక్ష్మ పోషకాలలోపం ఉన్నట్లు గుర్తించారు. నివారణకు కార్ టాప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్‌పీ 400గ్రాములు ఎకరానికి, లేదా ఫిప్రోనిల్ 400ఎంఎల్ ఒక ఎకరానికి, లేదా కోరాజిన్ 60 ఎంఎల్ ఒక ఎకరానికి సూక్ష్మ పోషకాలు లోప నివారణకు 13-0-45 ఒక ఎకరానికి 1 కేజీ లేదా ఫార్ములా 4 500 గ్రాములు ఎకరానికి, స్ప్రేచేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవి, ఏఈఓలు, రైతులు, చలి తీవ్రత తగ్గినట్టయితే వరి నాట్లు కోలుకుంటాయని తెలియజేశారు.

## నూతన షాపుల ప్రారంభోత్సంలో పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండ అర్బన్,1 ఫిబ్రవరి,ప్రభాతవార్త:



పట్టణంలోని దేవరకొండ రోడ్డులోని నూతనం ఏర్పాటు చేసిన అగ్మెంట్ గోల్డ్ లోన్ ఎంటర్ ప్రైజెస్‌ను బుధవారం బిఆర్ఎస్ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ శ్యామ్యూల్ ఆపరేషన్ మేనేజర్ కాశీనాథ్, మేనేజర్ సైదాచారి, సురేష్,రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా పట్టణంలోని దేవరకొండ రోడ్డులో చిన్నాల గణేష్‌కు చెందిన లెమన్ టీస్టాల్‌ను ఆయన ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్పీ అపూర్వరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎంఏ

నల్లగొండ అర్బన్,1 ఫిబ్రవరి,ప్రభాతవార్త:



నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అపూర్వరావ్‌ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరిశాఖ సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి బొకె అందజేశారు. పోలీస్ శాఖలోని స్త్రీలకు వైద్య పరీక్షలు డాక్టర్లు అనూకూలమైన తేదీలలో నిర్వహించాలని ఎస్పీ అన్నారు. అందుకు ఐఎంఏ సభ్యులు హామి ఇచ్చారు. హాస్పిటల్‌పై అనివార్యకారణాలతో దాడులు జరిగినప్పుడు తమకు, హాసిటల్స్‌కి రక్షణ కల్పించాలని వారు ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పుల్లారావు, జయప్రకాష్‌రెడ్డి, అనితారాణి, గౌరిశ్రీ, రాజేశ్వరి, శోభారాణి, పాల్గొన్నారు.

# కలంపై దాడి హేయమైన చర్య

### -తీవ్ర నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్, సీపీయం,బిజేపీ,బిఆర్ఎస్ఎస్

**మోత్కూరు, ప్రభాతవార్త :**

ప్రజాస్వామ్యంగా నిజాన్ని నిర్భయంగా ప్రచురించే పత్రిక విలేకరి అవిశెట్టి యాదగిరిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం హేయమైన చర్య అని బిజేపీ, కాంగ్రెస్, సీపీయం పార్టీ,బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు బుధవారం మోత్కూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే .. నవ తెలంగాణ పత్రిక విలేకరి అవిశెట్టి యాదగిరి మున్సిపల్ చైర్మన్ భర్తపై మున్సిపల్ కార్యాలయంపై పెత్తనం చెలాయిస్తున్న తీరుపై కథనం రాయడంతో బుధవారం మధ్యాహ్నం 1 గంటలకు గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు అవిశెట్టి యాదగిరిపై దాడి చేసి గాయపరిచారు.



ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్, బీజేపీ, సీపీయం నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేస్తూ తీవ్రంగా ఖండించారు. పత్రిక రంగంపై దాడి చేయడం హేయమని చర్య అని, నిజాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళి నిర్భయంగా చెప్పగలిగే పత్రిక రంగం విలేఖరిపై దాడి చేయడం సరైంది కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ జీ.లక్ష్మీ నరసింహా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు పొంగాల సత్యనారాయణ, బిజేపీ జిల్లా నాయకులు, రైల్వే బోర్డ్ మెంబర్ కొంతం నాగార్జునరెడ్డి, గౌరి శ్రీనివాస్, జిల్లా బిజేపీ ఉపాధ్యక్షులు బైరి చంద్రశేఖర్, సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లి యాదగిరి, సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపన అధ్యక్షులు బుర్రం శ్రీనివాస్‌గౌడ్ తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచం సోమయ్య, సజ్జన మనోహర్, గుండగోని రామచంద్రగౌడ్, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రబెల్లి యాదయ్య, మరారి అంజయ్య, ఆరె శ్రీనివాస్, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రజాకంఠక మతోన్మాద పాలనపై ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చేప్పాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



కేంద్రం ప్రజాకంఠక మతోన్మాద పాలనపై ప్రజలు ఓటు ద్వారా గుణపం దీంపాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం సిపిఎం పార్టీ కార్యాలయంకు చేరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశంలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా పని చేయాలని సూచించారు. ప్రజలను మతం పేరుతో చీల్చుతూ దేశ సంపదను మొత్తం కార్పొరేట్‌లకు కట్టబెడుతూ అదానీని ప్రపంచ ధనికులులలో మూడో స్థానంలో నిలబెట్టిన ఘనత బిజెపి నరేంద్ర మోడీదని విమర్శించారు. నరేంద్రమోడీ నిజస్వరూపం గుజరాత్ మరణకాండకు కారణం అని తెలియజేస్తూ బిబిసి డాక్యుమెంటరీ విడుదల చేసిందని దాన్ని బిజెపి రాద్దాంతం చేస్తుందని తెలియజేశారు. మోడీ ప్రధానమంత్రి కాక ముందు మాములు వ్యాపార వేత్తగాఉ న్న గౌతమ్ అధానీ నేడు 12 లక్షల కోట్లకు చేరుకున్నాడని ఇలా 1% మంది వద్దనే దేశంలో 70లో మంది ప్రజలకు సమానమైన ఆస్తులు ఉన్నాయని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగా మారారని ధనికులు మాత్రం మరింత ధనవంతులుగా అవతరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య రాజు, నాయకులు తలారి మాతయ్య, దార్ల దుర్గయ్య, ఆవుల కళమ్మ, వెంకటేశం, నాగరాజు, మంత్రి నర్సిం హ, కర్ణాకర్, పెంటయ్య, కాశయ్య, సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం ప్రజా సంఘాల నాయకులు గజం ఉప్పలయ్య, తోటి సంజీవ, గుండెబోయిన కృష్ణమూర్తి, పల్లెపాటి చంద్రాసు, మోత్కుపల్లి రఘు, ముల్కాజ్ పల్లి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీకోదండరామస్వామి మహోత్సవాలు

**చింతలపాలెం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామస్వామి ఆలయ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలలో భాగంగా బుధవారంఆలయం ముందు వేదమ ంత్రాల నడుమ ధ్వజస్థంభంప్రతిష్ఠించారు. ఈ వేడుకల్లో ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. మాజీ కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి, బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి పూజ కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీవారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమంలో ప్రజలు, భక్తులు పాల్గొన్నా రు. ఈ వేడుకలకు కుల మతాలకతీతంగా అందరు సహకరించినందుకు ఆలయ కమిటి సభ్యులు కృతజ్ఞ తలు తెలిపారు.

## దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక కలెక్టర్ ద్వారా జరపాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశానుసారం అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ఈనెల 3వ తేదీన నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యాక్రమ కరపత్రాన్ని మండల కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జె.గిరి మాట్లాడుతూ.. దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలని, జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయాలని, లబ్ధిదారుల ఎంపిక కలెక్టర్ ద్వారా జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బూసి మహేష్, ఉపాధ్యఉలు సిహెచ్.మహేష్, చెన్నూరి దానయ్య, నరేష్, పల్లెపాటి బాల నరసింహా, రవి తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ గతంగా పార్టీని మరింత బలోపేతం చేయాలి

### -పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

**గుండాల ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీని సంస్థ గతంగా మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులు వాలేపని చేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, పిసిసి సభ్యులు ఆండెం సంజీవరెడ్డిలు అన్నారు. బుధవారం వారు గుండాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈనెల 6 నుంచి గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామం నుంచి ప్రారంభించనున్న కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో కృషి చేయాలన్నారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన సమగ్ర వివరాలపై కరపత్రాలు రూపొందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరపరపు యాదగిరి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, కొలుకొండ యాదగిరి, నాయకులు తుమ్మ డెన్నిస్‌రెడ్డి, ఏలూరు రామ్‌రెడ్డి, కెమిడి రవికుమార్, కొర్న నరేష్, కుమ్మరకుంట్ల రాజారత్నం, పొన్నగాని నారాయణ, చంద్రగిరి రాజు, గుడెపుకుమార్, జక్కుల రాములు, పాలడుగు చిన్న ఐలయ్య, అంగిడి బక్కయ్య, పొన్నగాని అంజయ్య, రాపోలు అశోక్, జోగు శ్రీశైలం, కాళి వెంకన్న, కప్పరకనకా రెడ్డి, మద్దెపురం పరశురాములు, కొమ్ము మల్లయ్య, ఆకుల ఆంజనేయులు, మల్లెబోయిన రమేష్ పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో పాదయాత్రపై మండల సర్వసభ్య సమావేశం

**మోత్కూరు, ప్రభాతవార్త :**

ప్రతి గ్రామంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొంగాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరు మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.లక్ష్మీనరసింహారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రామచంద్రగౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రబెల్లి యాదయ్య, పొరుగుల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



కొండాపూర్ గ్రామానికి చెందిన రాగుల సత్తెమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి పిఎసిఎస్ డైరెక్టర్, బిఆర్ఎస్ మండల పార్టీ జనరల్ సెక్రెటరీ కొండ ముత్యాలు రూ.4వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోనె జహంగీర్, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు ముత్యాల కృష్ణ, మద్దూరి కృష్ణ, దాసరి పెంటయ్య, తూటి నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన మజ్జిగ జంగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి కరుణాకర్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి

**చింతలపాలెం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం మొండిచేయి చూపింది. బడ్జెట్ మొత్తం అంకెలగారడి చూపిస్తూ రాష్ట్రాల నుండి తీసుకుంటున్న పన్నులలో ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేస్తూ బిజెపి అధికారంలోఉన్న రాష్ట్రాలకు పెద్దపీట వేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్ట్‌లకు నిధులు కేటాయించాలని కోరినప్పటికీ మొండిచేయి చూపించి నిరాకరించింది. నూతనంగా ఏరా ్పటు చేస్తున్న రైల్వేలైన్ల విషయంలో బడ్జెట్‌లో త క్కువ నిదులు కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతుంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ భారతదేశంలో పేదరికం రూపుమాపే విధంగా కాకుడా ఉన్నోడికి మరింత దోచిపెట్టే విధంగా ఉందని సిపిఐ నాయకులు జియాఉద్దీన్ విమర్శించారు.

# ఘనంగా స్వామి వారి దోపోత్సవం....అశ్వవాహన సేవ

## మహాపూర్ణాహుతి ...చరమాంకానికి చేరుతున్న బ్రహ్మోత్సవాలు





*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

తెలంగాణశైవక్షేత్రంగా విరాజిల్లుతూ భక్తులను అనుగ్రహిస్తున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేవ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం తెల్లవారుఝామున దోపోత్సవము , అశ్వవాహన సేవలను శైవాగమ శాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు మృగయాత్రా వినోద ప్రవచనముచే భక్తులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశారు. పార్వతీ పరమేశ్వరులు తమ కళ్యాణ ఉత్సవం అనంతరం భూలోక యాత్రకు బయలుదేరి వనంలో విహరిస్తుండగా చోరులు స్వామి అమ్మవార్ల వస్తువులను దొంగిలించగా అది గమనించిన శివగణాలు చోరులను వెదికి పరమేశ్వరుని ఎదుట ప్రవేశపెట్టగా తాను ఉన్న వారి దగ్గర కొల్లగొట్టి లేని వారికి పంచుతూ ఉంటానని పరమేశ్వరునికి వివరించగా ఇక మీదట ఇలా చేయకుండా ఉండాలని, దొంగతనం మాని వేయాలని హితబోధ చేశారు. అంతట చోరులు తమ ఈ కథను స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు తెలిసేలా దీవించాలని వరం కోరాడని అర్చకులు ప్రవచించారు. కథకు అనుసారంగా భక్తులు చోరుల వేశధారణలో మొత్తం వృత్తాంతాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపించారు .అనంతరం స్వామి అమ్మవార్లను అశ్వవాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. కార్యక్రమాలలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.నవీన్, పర్యవేక్షకులు తిరుపత్తి రెడ్డి, ఆలయ సిబ్బంది ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్,వంశీ తదితరులు, అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకలు మరియు భక్తులు పాల్గొన్నారు.

### శాస్త్రోక్తంగా పూర్ణాహుతి

చెర్వుగట్టు వార్షికోత్సవాలలో భాగంగా జనవరి 28 నుండి ప్రారంభమైన దీక్షా హోమములు బుధవారం పూర్ణాహుతితో పూర్తయ్యాయి. యాగం అంటే వేదమంత్రాలతో శక్తిని స్థాపించే క్రతువు కావున క్షేత్రానికి తరలి వచ్చే భక్తులకు అన్ని భాదలనుండి ఉపశమనం కలిగించే శక్తి యాగం ద్వారా భక్తులకు అందుతుంది కావున ఉత్సవాలలో హోమములు నిర్వహిస్తారని ఆలయ అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ వివరించారు. నిత్యకైంకర్యాల అనంతరం బ్రహ్మోత్సవాలలో భాగంగా అష్టోత్తర శత కలశములతో అభిషేకములు, సూర్య నమస్కారాలు, దీక్షాహోమములు, బలి హరణ, జయాది హోమములు నిర్వహించిన అనంతరం మహా పూర్ణాహుతి సమర్పించారు. ధ్వజారోహణం, త్రిశూల స్నానం, వసంతోత్సవం, మహానివేదన, నరాజన మంత్ర పుష్పములు, సుహాసినీ పూజ, క్షేత్రపాలక శ్రీ కాలభైరవ స్వామి వారికి విశేష అభిషేకములు నిర్వహించారు. సాయంకాలం స్వామి వారికి పుష్పోత్సవం, ఏకాంతసేవలు నిర్వహించారు.

### నేడు గ్రామోత్సవం

నేడు చెర్వుగట్టు ,ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో గజవాహన సేవ గ్రామోత్సవము నిర్వహించిన అనంతరం అమ్మవారు తిరిగి గట్టు క్రింద ఆలయంలోకి పునఃప్రవేశించడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.

# మన ఊరు - మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌళిక వసతులు కల్పించి పాఠశాలలను బలోపేతం చేయుటకు తెలంగాణ ప్రభుత్వం మన ఊరు – మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అనా ఓనరు. అందులో భాగంగా బుధవారం పూర్తి స్థాయిలో మౌళిక వసతులు కల్పించిన పట్టణంలోని కతాల్‌గూడ, పద్మనగర్ ప్రాధమిక పాఠశాలలను ఆయన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. అదే విధంగా కనగల్ మండలంలోని కాశవారిగూడెం, బుడమర్లపల్లి ప్రాధమిక పాఠశాలలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయడానికి సుమారు రూ. 7900 కోట్లు నిధులు కేటాయించిందన్నారు. అన్ని పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు విషయ నిపుణులై సమర్ధత, నైపుణ్యంతో పనిచేస్తున్నారనిన ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, డీఈవో భిక్షపతి, కమీషనర్ రమణాచారి, ఎంపిపిలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ ప్రభుత్వం మహర్ధశ తెచ్చింది

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



మన ఊరు మన బడి, మన బస్తీ – మన బడి పథకంతో తెలంగాణ ప్రభుత్వం సర్కారీ పాఠశాలలకు మహర్ధశ తెచ్చిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డులో సాలార్జంగ్‌పేటలో మన బస్తీ మన బడి పథకంలో భాగంగా ప్రాధమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన మౌళిక సదుపాయాలను, అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశాయన్నారు. పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యంగా పెట్టుకుని మన ఊరు – మన బడి పథకంతో పాఠశాలల రూపురేఖలు మారుసు_న్నారన్నారు. లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలల్లో బాల బాలికలకు మరుగుదొడ్లు, వంటశాలలు, విద్యుత్ సదుపాయం, ఫ్యాన్లు, ప్రహారీగోడలు, ఆట స్థలం, వంట గది, భోజనశాల, విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఫర్నిచర్ ఇలా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. తొలి దశలో మండలానికి రెండు చొప్పున పాఠశాలలకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేశారని, ప్రాధాన్యత క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, ఎంఈవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయుడు రచ్చ మురళి, కౌన్సిలర్ మదార్, ఎస్ఎంసి చైర్మన్ సబీనాబేగం, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శాఖల సెంట్రల్ టీమ్ తనిఖీ

## పనుల తనిఖీలపై విమర్శలు

## నామమాత్రపు పరిశీలన

*ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*

ప్రభుత్వం అందజేసిన నిధులతో చేసిన పనులపై కేంద్ర పరిశీలన బృందం బుధవారం మండల పరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో తనికీ నిర్వహించారు. జాతీయ ఉపాదిహామీ, ఇందిరా క్రాంతి పథం, పంచాయితీ రాజ్యుఖకల ద్వారా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర బృందం పరిశీలించారు. స్మశాణ వాటికలు, డంపింగ్ యార్డ్, ఉపాధి హామీ, స్వయం సహాక సంఘాల పనితీరును, పెన్షన్లను, సడక్ యోజన పథకం పనులను, ఆవాస్ యోజన పథకం పనులను , వాటర్ షెడ్ పనులను పరిశీలించారు. స్వయం సహాయక సంఘం సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ లబ్దిదారులతో మాట్లాడారు. పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెషనల్ లెవెల్ మానిటరింగ్ బృందం సురంజన్‌రెడ్డి, శాంతికుమార్, అడిషనల్ డిఆర్‌డిఓ సంజీవరావు, ఎంపీడీవో మన్సూర్ నాయక్, ఎంపీఓ సంజీవ, మండల విద్యాదికారి దారాసింగ్, పీఆర్ఏఈ బాబురావు, ఏపీఓ ఈశ్వర్, ఏపీఎం మంజుల, గ్రామ సర్పంచ్ ఇరుగు మనీష, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులున్నారు.

### తనిఖీలపై విమర్శలు:

గ్రామాల్లో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులను తనికీ కోసం వచ్చిన అధికారులు నామమాత్రం పరిశీలన చేశారని కనీసం వచ్చిన అధికారులు నామమాత్రం పరిశీలన చేశారని కనీసం సమస్యను తెలుసుకోకుండా జరిగిన పనులు మాత్రమే సేకరించారని అక్రమాలపై వివరాలు తీసుకో లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఉపాధి, పంచాయితీ రాజ్, ఐకేపీ పథకాలలో జరిగిన లోపాలను పరిశీలన చేయలేదని విమర్శలు చేశారు.

# బస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదాద్రి దేవస్థానం అభివృద్ధి కార్య క్రమంలో భాగంగా రూ.6కోట్లుతో నిర్మించిన యాదాద్రి బస్ స్టేషన్‌ను బుధవారం మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విఫన గొంగిడి సునీత్ మహేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఈడి పురుషోత్తం నాయక్, ఆర్ఎంఎస్ శ్రీదేవి, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాసులు, జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఆలయ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్గొండ జిల్లా :
యాదగిరి గుట్ట, యాదాద్రి, భువనగిరి, భువనగిరి టౌన్, భువనగిరి రూరల్, భువనగిరి క్రైం

సంప్రదించాల్సిన చిరునామా

జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364